
## రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం పాట




3లో.. 2,01,116 రూపాయలకు వేలంపాట


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 17 , సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



2 లో..



శోభాయమానంగా శోభాయాత్ర

- నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం.. భారీ బందోబస్తు ఏర్పాటు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

ప్రభాతవార్త, సూర్యాపేట : వినాయకచవితి పర్వదినంలో భాగంగా నవరాత్రుల వేడుకలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 9 రోజులపాటు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడికి వీడ్కోలు పలికారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వినాయక నిమజ్జనాలు శోభాయమానంగా జరిగాయి. భారీ వాహనాలపై వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ వీధుల్లో ...





## గణేష్ నిమజ్జనంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తం

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:* గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద అయన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే చోట నీటిలో ప్రమాదం జరగకుండా విగ్రహాలు తీసుకువచ్చిన వారితో నిమజ్జనం చేయించకుండా జిల్లా యంత్రాంగం ద్వారా ఏర్పాటు చేసిన వారి ద్వారానే నిమజ్జనం చేయించాలని అదేశించారు.



2లో..

# నేడు 76వ తెలంగాణ విమోచన దినోత్సవం

- నిజాం నిరంకుశ పాలనపై తిరగబడ్డ గుండ్రాంపల్లి
- రజాకార్ల దాడికి సాక్షిగా గుండ్రాంపల్లి
- నైజామొన్ని తరిమిన గడ్డ
- చైతన్యంగా పోరాటానికి కదిలిన గ్రామాలు
- నేలకొరిగిన వందల మంది యోధులు







2 లో..

# మతం కన్నా మానవత్వం ముఖ్యం

- గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి
- మతసామరస్యానికి ప్రతీకగా నల్లగొండ జిల్లా
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





15లో..

# విఘ్నేశ్వరుడికి వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి

ఊరేగింపు చేస్తూ నిమజ్జనం చేశారు. తొమ్మిదవ రోజున నిమజ్జనాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు రోజుకో కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని విగ్నేశ్వరుడు కృపకు పాత్రులు అయ్యారు. ఈ సారి వినాయక ఉత్సవాలపై అధికార యంత్రాంగం గట్టిగా ఉంచింది. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టింది. సూర్యాపేట జిల్లాలో నిమజ్జనంలో భాగంగా 900 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి సూర్యాపేట పట్టణంలో పలు ప్రదేశాలను ముందుగానే ఎంపిక చేసి అక్కడే నిమజ్జనాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. సద్దుల చెరువులో పెద్ద ఎత్తున నిమజ్జనాలు జరిగాయి. సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులలో జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి, పలువురు నాయకులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం నిమజ్జనానికి తరలి వెళ్లారు. సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ అధికారులు నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. సద్దుల చెరవు నిమజ్జనాలతో అలరించింది. ఎక్కడ కూడా డీజేలకు అనుమతి ఇవ్వలేదు. పోలీస్ శాఖ అధికారులు, సిబ్బందిని గట్టిగా పెట్టడంతో డీజేలు ఏర్పాటు చేసుకొని నిమజ్జనానికి వెళ్లేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సాహసించలేదు. డీజేలు పెడితే కేసులు పెడతామని ముందుగానే పోలీసులు హెచ్చరించడంతో ఉత్సవ కమిటీ సభ్యులంతా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒక వైపు పోలీస్ శాఖ, మరోవైపు రెవెన్యూ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఎవరు కూడా మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనకుండా, నృత్యాలు చేయకుండా నిగా ఉంచారు. విగ్నేశ్వరుడి ఊరేగింపులో మద్యం సేవించి పాల్గొనడం సరైనది కాదని ముందుగానే హెచ్చరించారు. గజాననుడిని సాంప్రదాయ బద్ధంగా వీడ్కోలు పలకాలని సూచించారు. ముందుగానే అధికారులు ఏఏ ప్రాంతాల్లో నిమజ్జనం చేయాలో స్థలాలను సూచించడంతో ఉత్సవ కమిటీ సభ్యులు అక్కడికి వెళ్లి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 11 వేలకు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులను శోభాయమానంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. పెద్ద విగ్రహాలను భారీ క్రేన్ల సహాయంతో చెరువుల్లోకి దింపి నిమజ్జనం చేశారు. పట్టణాల్లో ఒక్కొక్క గణేష్ మండపానికి పోలీస్ శాఖ అధికారులు వరుస సంఖ్యలు కేటాయించారు. పోలీసులు సూచించిన రూట్ మ్యాప్ ప్రకారము నిర్దేశించిన మార్గాలలో శోభాయాత్రను నిర్వహించేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. మధ్యలో వచ్చి ఇతరులు ప్రవేశించకుండా ముందు జాగ్రత్త పడ్డారు. డీజేలు పెట్టకుండా బ్యాండ్ మేళం ఏర్పాటు చేసుకొని ఊరేగింపు ముందుకు సాగేలా చూశారు. శోభాయాత్ర సందర్భంగా పై భాగాన విద్యుత్ తీగలు తగలకుండా జాగ్రత్త పడ్డారు. విధుల నిర్వహణలో ఉన్న అధికారులకు, పోలీస్ సిబ్బందికి ఉత్సవ కమిటి సభ్యులు సహకరించేలా చూశారు. విగ్రహాలను నిమజ్జనం చేసేటప్పుడు తక్కువ సంఖ్యలో చెరువులు, బావులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లిన పోలీస్, రెవెన్యూ అధికారులు జాగ్రత్త పడ్డారు. పెద్దమొత్తంలో ఒకే చోట అంతా చేరకుండా చూశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 11 నియోజకవర్గ కేంద్రాలలో వినాయకుడి శోభయాత్ర శోభాయమానంగా జరిగింది. కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి, నకిరేకల్, నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, మునుగోడు, భువనగిరి, ఆలేరు తదితర నియోజకవర్గ కేంద్రాల్లో సాంప్రదాయ బద్ధంగా, అధికారులు సూచించిన మేరకు శోభాయాత్రను నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. చిన్నపిల్లలను నీళ్ళ వద్దకు వెళ్లకుండా దూరంగానే ఆపారు. డీజేలు ఏర్పాటు చేస్తే శోభాయాత్ర నిర్వహించడం జాప్యం అవుతుంది. డ్యాన్సులు వేస్తూ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేసేసరికి ఆలస్యం అవుతుండడంతో ఈసారి అధికారులు డీజేలకు అనుమతి ఇవ్వలేదు. దీంతో తక్కువ సమయంలో విగ్రహాలను నిమజ్జనం చేసి ఇంటి ముఖం పట్టారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారులు ముందుగానే సూచించిన స్థలాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. లడ్డు వేలం పాటలు పాడారు. పలుచోట్ల లడ్డు వేలం పాట వేల రూపాయలలో ధర పలికింది. సోమవారము ప్రభుత్వము సెలవు దినము కావడంతో వినాయకుడి శోభయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. అయా జిల్లాల్లో కూడా పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గణపతి పప్పా మోరియా, వెళ్లి రావయ్యా గణపయ్య అంటూ నినాదాలు చేశారు. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తికావాలని తొమ్మిది రోజుల పాటు విగ్నేశ్వరుని వేడుకున్నారు. భక్తి భావాన్ని చాటుకున్నారు. నిమజ్జనాల అనంతరం స్థానాలను చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఇంటి ముఖం పట్టారు.

## గణేష్ నిమజ్జనంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16: గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద అయన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే చోట నీటిలో ప్రమాదం జరగకుండా విగ్రహాలు తీసుకువచ్చిన వారితో నిమజ్జనం చేయించకుండా జిల్లా యంత్రాంగం ద్వారా ఏర్పాటు చేసిన వారి ద్వారానే నిమజ్జనం చేయించాలని అదేశించారు. నిమజ్జనం నిర్వహించే చోట గజ ఈతగాళ్లతో పాటు వైద్య, అరోగ్య సిబ్బంది, అగ్నిమాపక , రెవిన్యూ, పోలీస్, విధులకు నియమించబడిన అన్ని శాఖల ఉద్యోగులు సిద్దంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా వైద్య, అరోగ్య సిబ్బంది ప్రథమ చికిత్స కిట్లతో పాటు, ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లను సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వారితో పాటు తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో సుజాత, మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, సీఐ జనార్ధన్‌గౌడ్, ఏఈ బాలునాయక్, డాక్టర్ రామకృష్ణ, ఎస్.ఐ.లు సతీష్‌రెడ్డి, గోపాల్‌రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## నేడు 76వ తెలంగాణ విమోచన దినోత్సవం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

నిరంకుశ పాలకుల హింసోన్మాదం, భాసా ఆధిపత్యం, భూస్వామ్య-పెత్తందారి శక్తుల దాష్టీకాల నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు 17 సెప్టెంబర్ 1948 హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమై నేటికి 76 ఏళ్ళు పూర్తయ్యాయి. నేటికి తెలంగాణ విముక్తి, విమోచన, విలీనం, విద్రోహం అని ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. తాజాగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15 వచ్చినప్పటికీ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలోని కొన్ని జిల్లాల ప్రజలు నిజాం పాలనలోనే కొనసాగారు. కాల్మొక్తా.. బాంచన్ దొర అంటూ ఆనాడు తెలంగాణ ప్రజల దయనీయ స్థితిలో ఉండేవారు. నాఇ పరిస్థితుల్లో నిజాం నిరంకుశ పాలనలో స్వచ్ఛంద సంస్థ పేరుతో రజాకార్ల మూకల ఆగడాలకు విసుగుచెందిన ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పూనుకున్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి నిజాం సర్కారుకు, చరమగీతం పాడుతామని ఉద్యమించిన సాయుధ పోరాటానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మృతవీరుల స్మారక స్థూపం రజాకార్ మూకలు ఈ ప్రాంత ప్రజల ధన, మాన , ప్రాణాలను హరిస్తుంటే ఆ ఊరు తల్లడిల్లిపోయింది. నేడు 76వ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నాడు ఖాసీం రజ్వీ ఆధ్వర్యంలో రజాకార్ మూకలు గుండ్రాంపల్లి గుండెపై ఏర్పరిచిన గాయల వేదన, నాటి పరిస్థితులపై ప్రభాతవార్త ప్రతినిధి ప్రత్యేక కథనం.

### మజ్లీస్ ఇత్తెహదూల్ ముసల్మాన్ సంస్థ ఏర్పాటు

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన అనంతరం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి నిజాం రాజు విముఖత వ్యక్తం చేయడంతో భారత ప్రభుత్వం నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందనుకొని నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని 1947-48 సంవత్సరం ఖాసీం రజ్వీ సారథ్యంలో మజ్లీస్ ఇత్తెహదుల్ ముసల్మాన్ అనే స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసి నిజాం అండతో వాలంటీర్లను నియమించింది. అందులో పని చేసే కార్యకర్తను రజాకార్ ( స్వచ్ఛంధ కార్యకర్త) అని పిలిచేవారు.

### తమ లక్ష్యాన్ని మరిచి దాడులకు తెరలేపిన రజాకార్లు

నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆచరణలో తమ లక్ష్యాన్ని మరిచి ఆయుధాలను సమకూర్చుకొని, గడీలను ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ ప్రాంతంలోని నిజాం ఆధీనంలోని గ్రామాలపై దాడులు చేస్తూ దౌర్జన్యాలకు తెరలేపారు. ప్రజల నుండిపెద్ద ఎత్తున పన్నులు వసూలు చేయడం, చెల్లించని వారిపై దాడులు చేసేవారు. పేద, ధనిక అనే తేడా లేకుండా, మహిళలను విచక్షణ రహితంగా దాడులకు గురి చేస్తూ అత్యాచారాలు, దోపిడీలకు పాల్పడ్డారు.

### దౌర్జన్యాలకు శ్రీకారం చుట్టిన సయ్యద్ మక్బూల్....

సూర్యాపేట తాలూకాలోని వర్ధమానకోటకు చెందిన సయ్యద్ మక్బూల్ (సైదిమోల్) అక్క చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలో ఉండేది. నిజాం సైన్యంలో ఉద్యోగం చేసుకునే మక్బూల్ తన భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో తన ముగ్గురు కుమారులను తీసుకొని గుండ్రాంపల్లిలోని తన అక్క ఇంటికి వచ్చాడు. బ్రతుకుదెరువు కోసం ఇదే మండలంలోని ఏపూరు గ్రామంలోని ఓ భూస్వామి వద్ద పనిలో చేరాడు. కొద్ది కాలానికే రజాకార్లతో కలిసి దళ సభ్యులుగా ఏర్పరచుకొని గ్రామంలో అనేక అరాచకాలు, మతమార్పిడులు, భూ ఆక్రమణలకు పాల్పడుతూ బురుజును (ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలగా కొనసాగుతుంది) నివాసంగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆనాటి నుండి మక్బుల్ అరాచకాలకు శ్రీకారం చుట్టారు.నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ పోరాటాన్ని నడిపించారు. భూమి, భుక్తి, వెట్టిచారికి విముక్తి కోసం నిజాం సర్కారుకు వ్యతిరేకంగా తెలంగాన సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజలను రక్షించేందుకు సాయుధ పోరాటంలో గుండ్రాంపల్లి, ఏపూర్, రెడ్డిబావి, సైదాబాద్, గుండ్లబావి, పంతంగి, ఆరెగూడెం, పలివెల, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, ఎలికట్టె గ్రామాలకు చెందిన యువకులు దళాలుగా ఏర్పడి రజాకార్లకు ఎదురొడ్డి దాడులు చేసేవారు. దీనిని సహించని మక్బూల్ తిరుగుబాటుదారులపై దాడులు చేశాడు. ఒకసారి అతని దాడిలో వందల మంది యువకులు, రైతులను గుండ్రాంపల్లిలో బంధించి కత్తులతో తలలు కోసి మృతదేహాలను గ్రామం నుంచి ఏపూర్ గ్రామానికి వెళ్ళే దారిలో ఉన్న బావిలో పడేశాడు. నాడు (30 మందిని మాత్రమే గుర్తించారు. )ఈ సంఘటనతో సాయుధ పోరాటంలో పాల్గొంటున్న వారు తమ పోరాటాలను ఉధృతం చేశారు. సయ్యద్ మక్బూల్ ఆధ్వర్యంలో రజాకార్ల సేనలు కొనసాగించిన అఘాయిత్యాలకు నెత్తుటి సాక్ష్యంగా నిలిచింది. గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ మృత వీరుల స్మారక స్థూపం.

### సయ్యద్ మక్బూల్‌పై సాయుధ దళాలు దాడులు

గ్రామాల్లో మక్బూల్ చేసిన అరాచకాలను ఎదిరిస్తూ సాయుధ పోరాట దళాలు రెండుసార్లు దాడులు జరిపాయి. మునుగోడు మండలం పలివెలకు చెందిన కమాండర్ కొండవీటి గురున్నాథరెడ్డి మరికొందరు 1948 జూన్ 19న గుండ్రాంపల్లిలోని మక్బూల్ ఇంటిని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఆదాడిని గ్రహించిన ఆయన తప్పించుకున్నాడు. దీంతో దళాల్లో పాల్గొన్న యువకులు అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరు మరోసారి జరిపిన దాడుల్లో తన ఇంటి మిద్దెపై తన రెండో భార్యతో ఉన్న మక్బూల్ చేతి గాయంతో తప్పించుకోగా, కానీ అతని భార్యను చంపారు. ఈ ఘటనతో కసి పెంచుకొని హైదరాబాద్ నుంచి మరికొంతమంది రజాకార్ మూకలను పిలుపించుకొని ప్రతీకారంగా దాడుల్లో పాల్గొన్న వారి ఇళ్ళపై దాడులు చేస్తూ గ్రామంలో మరిన్ని దాడులకు పాల్పడ్డాడు. అనంతరం 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాదన సంస్థానాన్ని విలీనం చేస్తున్నట్లు నిజాం రాజు ప్రకటించడంతో మక్బూల్ ఇల్లు ఖాళీ చేసి రాత్రికి రాత్రి రెడ్డిబావి గ్రామం మీదుగా హైదరాబాద్ పారిపోయాడు. ఆ తర్వాత పాకిస్తాన్ పారిపోయినట్లు ప్రజలు చెప్పుకుంటారు. నాటి నుండి సెప్టెంబర్ 17న స్మారక స్థూపం వద్ద తెలంగాణ విమోచనదినంగా తెలంగాణ వాదులు అమరవీరులకు నివాళులర్పిస్తు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఇక్కడి నుండి ప్రారంభమవుతున్నాయి.

### అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణం...

నాటి సాయుధ పోరాటంలో అమరులైన వందల మందిని బావిలో పడేసిన చోట తొలిసారిగా 1985లో సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించి ఆవిష్కరించారు. స్థూపం చిన్నగా ఉండటంతో 1993 జూన్ 4వ తేదిన మరోసారి నిర్మించారు. జాతీయ రహదారి విస్తరణో భాగంగా స్థూపాన్ని తొలగించగా మసీదుకు ఎదురుగా (ప్రస్తుతం ఉన్నది) నూతనంగా 11 జూన్ 2016న నిర్మించారు. ఈ స్తూపాన్ని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి చేతేల మీదుగా ఆవిష్కరించారు. అమరులైన వారిలో 26మందిని మాత్రమే గుర్తించి వారి పేర్లను స్థూపంపై శిలాఫలకంపై లిఖించారు. నాటి నుండి ఈ స్థూపం వద్దనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోరాట యోధులను స్మరిస్తూ, నివాళులర్పించడం ఆనవాయితీ జరుగుతుంది.

### గుండ్రాంపల్లి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**గరిషె శేఖర్ (చిట్టిబాబు), గుండ్రాంపల్లి**

రజాకార్లకు , నిజాం నవాబు ఆగడాలకు వ్యతిరేకంగా బృహత్తర పోరాటం చేసిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రకు ప్రభుత్వాలు తగిన గుర్తింపునిచ్చి, భావితరాలకు తెలిపే విధంగా పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి. గ్రామంలో స్మృతివనాన్ని, నిర్మించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని గుండ్రాంపల్లి గ్రామంలోనే ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

### నమస్తే పెట్టలేదని మక్బూల్ కొట్టాడు

**నమ్ముల బుచ్చయ్య, గుండ్రాంపల్లి**

ఐదేళ్ళ వయసున్నప్పుడు ఒక రోజు నేను ఆడుకునే సమయంలో మక్బూల్ ఎదురయ్యాడు. తనకు నమస్తే పెట్టలేదని చెంపమీద కొట్టాడు. మక్బూల్ ఎదురయ్యాడు. తనకు నమస్తే పెట్టలేదని చెంపమీద కొట్టాడు. మక్బూల్ గ్రామంలో అనేక అరాచకాలు చేస్తూ ఎంతోమంది ధన, మాన ప్రాణాలను హరించాడు. ఆయనకు వ్యతిరేకంగా పనిచేసే వారినందరినీ చంపి బావిబొందలో పడేశాడు. మక్బూల్‌కు భయపడి అందరూ ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్ళారు. భారత ప్రభుత్వ మిలిటరీ గ్రామంలోకి వస్తుందనే సమాచారం తెలుసుకొని మాఊరి నుండి పారిపోయాడు. నిజాం పరిపాలన ముగిసిన తర్వాత అందరం ప్రశాంతంగా జీవిస్తున్నాము.

### స్థూపం నిర్మాణంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది

**మిద్దెల మల్లేశం గౌడ్, మాజీ సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి, గుండ్రాంపల్లి**

ప్రపంచ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణ సాయుధ పోరాటంలో నేను ప్రత్యక్షంగా పాల్గొనకలేకపోయినా నాటి పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థంగా సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిగా తాను పనిచేసిన కాలంలో ఆ పార్టీ గ్రామ వ్యవస్థాపక సభ్యులు చెరుకు ఉషాగౌడ్, నమ్ముల యాదగిరి, కన్నయ్య, రాములు, బొడిగె బుచ్చయ్య, మిద్దెల అంజయ్య, గోపగోని సత్తయ్య, పంతంగి శంకర్, నమ్ముల రాములుతోపాటు పలువురి సహకారంతో తొలిసారిగా 1985లో స్మారక స్థూపాన్ని నిర్మించడంలో నా భాగస్వామ్యం ఉండటం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాజీవితంలో మర్చిపోలేని అనుభూతిని కలిగిస్తుంది. సాయుధ పోరాట స్పూర్తితో యువత సోషలిస్టు వ్యవస్థ ఏర్పడడానికి కృషి చేయాలి.

# పుస్తకాల విజ్ఞాన భాండాగారాలు : ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి




చౌటుప్పల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం పది మంది స్నేహితులతో సమానమన్నారు. ఎంతో మంది మేధావులు తమ జ్ఞానాన్ని పుస్తక రూపంలో విడుదల చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు విజ్ఞానం కోసం మంచి పుస్తకాలను చదివే అలవాటును అలవర్చుకోవాలన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కొని మంచి పుస్తకం కొనుక్కోవాలని పెద్దలు చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పిల్లల స్థాయి నుంచే మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలకు, యువత, విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించేందుకు గ్రామీణ స్థాయిలోకి పుస్తకాలను తీసుకువచ్చి నందుకు నవ చేతన పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, బచ్చనగోని గాలయ్య, పొట్ట సత్యం, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్, రామలింగం, టంగుటూరి రాములు, రొండి నర్సింహా, రెహమాన్, జి.భాస్కర్, నవ చేతన సంచార పుస్తకాలయం ఇంచార్జీ సుధాకర్, సిబ్బంది స్వామి, శివ తదితరులున్నారు.

## క్రిష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

బీబీనగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



క్రిష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద సోమవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ నాయకులు బెండ ప్రవీణ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, పంజాల సదానంద్‌గౌడ్, శివ, శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేశం యాదవ్, బింగి చంద్రశేఖర్, విజయకృష్ణ, టంటం గణేష్, శేషు, యూత్ సభ్యులు తదితరులున్నారు.

## ప్రశాంతంగా నిమజ్జన కారక్రమాలను నిర్వహించుకోవాలి : సిపి సుదీర్‌బాబు

బీబీనగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



వినాయక నిమజ్జన శోభయాత్రలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రాచకొండ సిపి జి.సుదీర్‌బాబు అన్నారు. వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన పెద్ద చెరువును ఆయన సోమవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్య క్రమంలో డిసిపి రాజేష్ చంద్ర, అడిషనల్ డిసిపి సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిపి ఈ.రవికుమార్‌రెడ్డి, సిఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ ఎన్.రమేష్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కరంటోతు శ్రీను నాయక్

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నరాయణపురం మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కరంటోతు శ్రీనివాస్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫార్సు మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీనివాస్ నాయక్‌ను ఎంపిక చేసిన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి జారీ చేసిన నియామక పత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. డిసిసి ఉపాధ్యక్షు నిగా మందుగుల బాలక్రిష్ణ, జనరల్ సెక్రటరీగా కరంటోతు భిక్షపతినాయక్, గుత్తా ఉమా ప్రేమ్‌చందర్‌రెడ్డి, నోముల మాదవరెడ్డి, ముద్దంగుల నర్సింహా లను డిసిసి అధ్యక్షులు నియామక పత్రాన్ని జారీ చేయగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.

## అమీర్‌అలీ పౌండేషన్ సేవలు అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:



అమీర్‌అలీ పౌండేషన్ నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని అనుముల మండల మైనార్టీ నాయకులు బాబోద్దీన్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అమీర్ అలీ పౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలను, ప్రభుత్వ అస్పత్రిలో పండ్లు, బ్రేడ్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాదపడుతున్న కుటుంబానికి చేయూతనందించడం పట్ల అమీర్‌అలీ పౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్‌అలీ, ఖాజామెయినుద్దీన్, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కట్టంగూర్ మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్ మృతి

నేడు కట్టంగూర్‌లో అంత్యక్రియలు



**కట్టంగూర్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త** కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్(77) సోమవారం మృతిచెందారు. కాగా యర్కల జానయ్యగౌడ్ మేజర్ గ్రామపంచాయతీ అయిన కట్టంగూర్ 1995 నుంచి 2001 వరకు సర్పంచిగా పనిచేశారు. ఇండిపెండెంట్‌గా పోటీచేసి విజయం సాధించి అప్పట్లోనే రికార్డు సృష్టించారు. ఆయన పనిచేసిన కాలంలోనే గ్రామపంచాయతీకి నూతన భవనంతోపాటు,మండల తహశీల్దార్,ఎంపిడిఓ, పోలీస్‌స్టేషన్,ఆర్టీసీ బస్టాండ్ వంటి తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. నిరంతరం కట్టంగూర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు. ఆయన మృతిపట్ల పలువురు తమ ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని వ్యక్తంచేశారు. యర్కల జానయ్యగౌడ్‌కు భార్య దుర్గమ్మతోపాటు ఇరువురు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు యర్కల రవికుమార్‌గౌడ్ ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తుండగా, రెండో కుమారుడు యర్కల శ్రీనివాస్‌గౌడ్ డిస్ట్రిక్ట్ ఫారెస్టు ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం 10గంటలకు జరుగుతాయని కుటింబికులు తెలిపారు.

## వినాయక మండపాల్లో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:



అనుముల మండలం పులిమామిడి, కేక్ కాల్వ, మర్లగడ్డగూడెం, హాలియా మున్సిపాలిటీలోని పలు వినాయక మండపాల్లో సాగర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గణనాధుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా , సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాలే వెంకట్‌రెడ్డి, నల్లగొండ సుదాకర్, సురభి రాంబాబు, బుర్రి మొగులయ్య, బూరుగు వెంకటేశ్వర్లు , కొల్లు కృపాకర్‌రెడ్డి, నడ్డి సత్తయ్య, పగడాల నరేందర్, కొల్లు శేఖర్‌రెడ్డి, మాలే కోటిరెడ్డి, కొల్లు భూపాల్‌రెడ్డి, కలకుంట్ల వెంకటాచారి, కొండ శివ, రావులపాటి ఎల్లయ్య, బెజవాడ కృష్ణ, భాస్కర్, మదు, మనీ, శంకర్, బండి కిరణ్, మద్దిమడుగు మార్క్, లింగయ్య, రమేష్‌గౌడ్, రఘు, రాంబాబు, సంజీవరెడ్డి, హరీష్, శివ, గిరి, శంకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కోటయ్య, వెంకట్‌రెడ్డి, మధు, నవీన్, వేణు, అజయ్, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం పాట

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:



హాలియా మున్సిపాలిటీలోని అనన్య గ్రేటర్ కమ్యూనిటీ వెంచర్‌లో గ్రేటర్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద లడ్డు వేలం పాట రికార్డ్ స్థాయిలో పాడారు. గణనాధుని లడ్డును వేలం పాటలో రిక్కల జానారెడ్డి పద్మ దంపతులు 2,01,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా కమిటీ నిర్వాహకులు జానారెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించి గణనాధుని లడ్డును అందజేశారు. కార్యక్రమంలో వెంచర్ డైరెక్టర్ అశోక్, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నిమజ్జనం

-భక్తుల కోలాహలం నడుమ.. గంగకు చేరిన గణనాథుడు...

-మహిళలు, యువకుల నృత్యాలు, కోలాటాల నడుమ గణనాథుని ఊరేగింపులు

-లడ్డు పాటలు, అన్నదానాలతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ

-డీఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

**కోదాడ ప్రభాతవార్త:** గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న



గణనాథులను పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జన కార్యక్రమాలను పట్టణ ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో కోలాటాలు, నృత్యాలతో మహిళలు, పిల్లలు, పురుషులు గణనాథునికి వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా సోమవారం ఉదయం గణనాథునికి గణేష్ మండపాలలో



ప్రత్యేక పూజలు నిర్వహించి మంచి గుమ్మడికాయతో దిష్టి తీసి వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక వాహనాలపై శోభాయాత్రకు తరలి వెళ్లారు. లడ్డు పాటలు అన్నదానాలు, ప్రసాదాల పంపిణీతో కోదాడ పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణం మొత్తం గణనాథుని ఊరేగింపులలో మారు మోగింది. పలు వినాయక ఉత్సవ కమిటీలు ప్రత్యేకమైన దుస్తులు ధరించి రంగులు చల్లుకుంటూ ఆకట్టుకున్నారు. మహిళలు, పిల్లలు, పెద్దలు నృత్యాలు చేస్తున్న తీరు చూపరులను ఆకట్టుకుంది. నిమజ్జనంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, పట్టణ సీఐ రాము ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కోదాడ వద్ద నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మారంగా చేశారు. పలుచోట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై నిమజ్జనం ఊరేగింపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఉత్సవ కమిటీలు, స్తానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కోదాడ ప్రభాతవార్త:

రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేస్తున్న ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్‌ని సర్వే చేసి, అనం తరం మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా కోదాడ బస్టాండ్‌లో పనిచేస్తున్న ఆర్టీసీ స్వీపర్సు అండ్ గ్యారేజీ వర్కర్స్‌గా పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్‌కి నేటికీ కనీస వేతనం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువ చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాకిని కార్మికులు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులగా గురిస్తా అని మాయమాటలు చెప్పి కార్మికులను



మోసం చేసి కనుమరుగైపోయిందని వారు అన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, కార్మికులు సైదమ్మ, కందుకూరి సుగుణమ్మ, మరియమ్మ, చైతన్య, నాగమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటీసీ మృతి మండల అభివృద్ధికి తీరని లోటు

కోదాడ ప్రభాతవార్త:



కోదాడ మాజీ జడ్పిటీసీ మందలపు కృష్ణకుమారి మృతి మండల అభివృద్ధికి తీరని లోటు అని సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక పలువురు నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోదాడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మందలపు కృష్ణకుమారి సంతాప సభకు హాజరై మాట్లాడారు. కృష్ణకుమారి హఠాత్తుగా మృతి చెందడం తీవ్రమైన బాధను కలిగించిందన్నారు. కృష్ణకుమారి పేరుతో కుటుంబ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆమె పేరును సజీవంగా నిలవాలని కోరారు. కృష్ణకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మహబూబ్ జానీ, పుల్లారెడ్డి, టీపీసీసీ చైర్మన్ సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం

నడిగూడెం,సెప్టెంబర్16, ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం వినాయక నిమజ్జనాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక విగ్రహాలను ట్రాక్టర్‌లపై ఏర్పాటు చేసి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ప్రతి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. విఘ్నేశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. గణపతిబప్ప మోరియా, విఘ్నేశ్వర మహారాజ్‌కు జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డూ వేలంపాటలు పాడారు. అనంతరం వినాయక విగ్రహాలను చెరువుల్లో, కుంటల్లో, బావుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నడిగూడెం, రామాపురం, సిరిపురం, రత్నవరం, శ్రీరంగాపురం, వల్లాపురం గ్రామాలలో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది.

## గ్రామాల్లో అన్నదానాలు

**నడిగూడెం,సెప్టెంబర్16, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా నడిగూడెం, వల్లాపురం, రామాపురం, సిరిపురం, తదితర గ్రామాలలో సోమవారం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి అన్నదానం నిర్వహణకు ఆర్థిక సహకారం అందించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదానాలను నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రులను అత్యంత వైభవోపేతంగా చేపట్టారు.

కోదాడ వార్త



## కాస్మోటిక్ చార్జీలు మంజూరు చేయాలి

నడిగూడెం,సెప్టెంబర్16, ప్రభాతవార్త :

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు మూడు మాసాలుగా కాస్మోటిక్ చార్జీలు చెల్లించనందున వెంటనే విడుదల చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. ఈ విద్యా సంవత్సరం కొత్తగా జాయిన విద్యార్థులకు కూడా కాస్మోటిక్ చార్జీలు మంజూరు కాలేదని అన్నారు. కొన్ని పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మరికొన్ని పాఠశాలలో 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులను నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ.100లు కాస్మోటిక్ చార్జీలు చెల్లించాల్సి ఉండగా .. నేటి వరకు ఈ విద్యాసంవత్సరంలో మంజూరు చేయలేదని అన్నారు. దీంతో విదాయర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.బ్యాంకు ఖాతాలను తెచ్చి సిద్ధంగా ఉంచారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే కాస్మోటికన మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా గణనాథుడి శోభాయాత్ర

మునగాల ప్రభాతవార్త:



ఘనంగా గణనాథుని శోభాయాత్రను మునగాల మండల వ్యాప్తంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదిరోజులపాటు పూజలు నిర్వహించిన భక్తులు సోమవారం మండల వ్యాప్తంగా శోభ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద గణనాథుడి చేతిలో ఏర్పాటు చేసిన లడ్డూని వేలంపాట వేయడం జరిగింది. అనంతరం గణనాథుని ఊరేగింపుగా తీసుకు వెళ్తూ ఇంటింటా పూజలు అందుకోవడం జరిగింది. కోలాటాల మధ్య సందడి వాతావరణం మహిళలు అధిక సంఖ్యలో ఈ యాత్ర నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక డాన్స్ నిర్వహించారు. దీంతో చూపర్లను కనువిందు చేసింది. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

## నిబంధన మేరకు నడుచుకోవాలి

మునగాల ప్రభాతవార్త:



గణేష్ నిర్వహణ కిమటీ నిబంధనల మేరకు నడుచుకోవాలని ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథులకు నిమజ్జనం చేయుటకు ఎన్ఎస్పీ కాలువలో అనుమతి లేదని సూచించారు. ప్రతి ఒక్కరు గమనించి సమీప చెరువులలో నిమజ్జన వేడుకలు చేపట్టా లన్నారు. డీజేలు పెద్ద సౌండ్ సిస్టంలతో నిమజ్జంలో అలా హడావుడి చేస్తూ గొడవలకు పాల్పడవద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అనుమతి లేని కాలువల వద్ద లోపలికి వెళ్లకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్వహణ కమిటీ అధికారులకు సహకరించాలన్నారు.

## కొనసాగుతున్న గండ్లు పూడ్చివేత పనులు

**నడిగూడెం,సెప్టెంబర్16, ప్రభాతవార్త :**మండలంలోని కాగిత రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడడంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఆదివారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనులను పరిశీలించారు. దీంతో పగలు, రాత్రి గండ్లు పూడ్చివేత పనులను అధికారులు దగ్గరుండి చేయిస్తున్నారు. 15 రోజులుగా సాగర్ ఎడమ కాలువ నీరునిలుపుదల చేయడంతో కాలువ కింద సాగు చేసిన వరిపైరులన ఎండిపోతున్నాయి.అధికారులకు త్వరగా గండ్లు పూడ్చివేత పనులు పూర్తి గావించి నీటిని పున:రుద్ధరించాలని కోరుతున్నారు. ఫ్లైడ్ లైట్లను ఏర్పాటు చేసి పనులు వేగవంతంచేశారు. నడిగూడెం మండల పరిధిలో సాగర్ ఎడమ కాలువ నీరు పూర్తిగా నిలిచిపోయింది. ఈ క్రమంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు త్వరగా పను పూర్తి చేసి వారం రోజుల్లోకాలువలో నీరు పారించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## యర్కల జానయ్యగౌడ్‌కు పలువురి నివాళులు

కట్టంగూర్,సెప్టెంబర్ 16,(ప్రభాతవార్త)



మండలకేంద్రానికి చెందిన మాజీసర్పంచి యర్కల జానయ్యగౌడ్ మృతిచెందడంలో పలువురు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, అంబేద్కర్‌వాది,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి ఇద్దయ్య, నిమ్మనగోటి సైదులు, జిల్లా యాదయ్య, కాపుగంటి శ్రీను, కోమటి దశరథ,తంతెనపల్లి కృష్ణయ్య, బొల్లెద్దు యాదయ్య, యర్కల పెంటయ్య,యర్కల అంజయ్య, సంఘ సేవకులు,విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య,యర్కల రాములు, యర్కల రవికుమార్, యర్కల శ్రీనివాస్, యర్కల మల్లేష్‌గౌడ్, యర్కల వినయ్‌తేజస్వీ, కొల్లు వీరేశంగౌడ్, సమ్మెట వెంకన్న తదితరులు ఉన్నారు.

## కలిసి చదువుకున్న స్నేహితునికి అండగా

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



10వ తరగతిలో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న తోటి స్నేహితులు ఆర్థికంగా, హార్దికంగా అండగా ఉన్నామని ధైర్యం కల్పించారు.వివరాలలోకి వెళ్ళగా నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పగిడోజు సైదాచారి మెదడులో కణితితో ఆరోగ్యం బాగలేక గత కొంత కాలంగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవలి అక్కడ ఏర్పడిన నీరును తొలగించడానికి శస్త్ర చికిత్స చేశారు.మరో మేజర్ సర్జరీ కూడా చేయవలసి ఉందని వైద్యులు తెలిపారు.ఇదిలా ఉండగా తమ తోటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న అలనాటి స్నేహితులు నిమ్స్ ఆస్పత్రికి వెళ్ళి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా తమ వంతు సహాయంగా రూ.60వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.చిన్ననాటి స్నేహితులు అండగా తరలిరావడం పట్ల సైదాచారి భార్య ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఆస్పత్రికి వచ్చింది ఇదుగురే అయినా 90 మంది స్నేహితులు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించి భరోసా ఇచ్చారు చిన్ననాటి స్నేహితులు వీసం నాగరాజు, కొత్త దుర్గయ్య, నర్రా శ్రవణ్ కుమార్, సాగర్ల వెంకన్న, మట్టపల్లి సత్యనారాయణ, సామ రాఘవేందర్ రెడ్డి తదితరులు.

## బుచ్చమ్మకు నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అత్తగారు ఇటీవలి అనారోగ్యంతో అకాల మరణం చెందారు.సోమవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర రహదారులు మరియు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండలంలోని దావరి గూడెం గ్రామంలో పోలగోని బుచ్చమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారికి తమ సంతాపాన్ని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, అబ్బగోని రమేష్, వడ్డె భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక పట్ల శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా తేలుకుంట్ల చంద్రశేఖర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం ఈ మేరకు రాష్ట్ర బాధ్యులు ఆయనకు నియామకపత్రాన్ని అందజేయడం పట్ల మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డా॥పాల్వాయి భాస్కర్ రావు మరియు మండల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా, ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ గుప్త, నల్లగొండ చందూరు ఆర్యవైశ్య పెద్దలు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపి సన్మానించారు.ఆయన ఎన్నిక పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో పసునూరి పాండురంగయ్య, పాల్వాయి ప్రసాద్, శ్రీకాంత్, దేవరశెట్టి నారాయణ, బండారు రాంబాబు, నల్లగొండ శ్రీనివాస్, అమరవాది రాములు, కిషన్, భాస్కర్, సోమయ్య, సంపత్, భిక్షమయ్య, తదితరులు గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఉన్నారు.



## గణనాధుని సన్నిధిలో ఘనమైన పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో యువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , ఎస్సై డి.క్రాంతి కుమార్ మరియు స్థానిక నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితంగా మట్టివినాయకులను ఏర్పాటు చేసి పూజలు చేయడం నిజంగా ప్రశంసనీయమని నిర్వాహకులను అభినందించారు.పర్యావరణ హితంగా పండుగలను జరుపుకోవడం వల్ల అందరికీ మంచి జరుగుతుందని ఎస్సై అన్నారు.నిమజ్జనం సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.పట్టణ కేంద్రానికి చెందిన కన్నెబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కన్నెబోయిన సైదులు, వడెడ భూపాల్ రెడ్డి, యువ యూత్ కమిటీ సభ్యులు కన్నెబోయిన నరసింహ, బోయపల్లి శ్రవణ్, ఎన్నపల్లి శశి, గోదల మహేందర్ రెడ్డి, సామ సత్తిరెడ్డి, జైపాల్, శివరాం రెడ్డి, రాచకొండ సాయి, సురబోయిన ప్రసాద్, గద్దం కళ్యాణ్, రెడ్డిపల్లి నరేష్, శ్రీపతి గణేష్, కంచోజు నరేస్, పాపాల శంకర్, రెడ్డిపల్లి వెంకన్న, స్థానిక నాయకులు, యువ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో గణేష్ నిమజ్జనానికి పోలీసుల బందోబస్తు

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**మండల వ్యాప్తంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడిని పలు గ్రామాలలో ప్రతిష్టాపించిన గణేష్ మండపాల నిర్వాహకులు సోమవారం ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు జరగకుండా పసర ఎస్సై కమలాకర్ తన సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. పసర, చల్వాయి, గోవిందరావుపేట జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనాలకు ఇబ్బంది తలెత్తకుండా పర్యవేక్షణ నిర్వహించారు. ఇబ్బంది తలెత్తకుండా పర్యవేక్షణ నిర్వహించారు. చల్వాయి గ్రామ పంచాయితీ పరిధిలోని గౌరారం చెరువు వద్ద నిమజ్జనం చేసే ప్రదేశంలో చిన్న పిల్లలు, పెద్దలు, స్త్రీలు చెరువులోకి దిగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. చెరువులో నిమజ్జనం చేసే టైంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

## సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

..సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

...నెల్లికంటి సత్యం



**చింతపల్లి,16సెప్టెంబర్,ప్రభాతవార్త :** నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరుల స్మారక స్థూపాలవద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ నాటి చరిత్రను నేటి తరానికి తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా 4వ రోజు మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు.వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్ర ప్రభుత్వం కపట నాటకం ఆడుతుందని విమర్శించారు. బిజెపి సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ హిందూ ముస్లీం గొడవగా చిత్రీకరిస్తుందని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ ,మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని యుగంధర్‌రావు,కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,దేపా సుదర్శన్‌రెడ్డి ,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిమజ్జనాన్ని పరిశీలించిన ఎస్పీ

ప్రభాతవార్త, సూర్యాపేట



సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జన. సంప్రక్రియ పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ బందోబస్తు పరిశీలించారు. ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిమజ్జనం ప్రక్రియ జరుగుతున్నది, సిబ్బంది అందరూ అప్రమత్తంగా పని చేస్తున్నారు అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీలు శోభాయాత్ర సమయంలో నిమజ్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. ఎస్పీ వెంట అదనపు జనార్ధన్ రెడ్డి, డియస్‌పి రవి, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, సూర్యాపేట పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్, పోలీసు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాధులు

కన్నుల పండుగగా గణనాధుల శోభాయాత్ర

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో గణనాధుల నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది. పలు ఆలయాల్లో మరియు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాధులు తొమ్మిది రోజులు దీప, ధూప, నైవేద్యాలతో విశేష పూజలు అందుకొని సోమవారం అత్యంత శోభాయమానంగా భక్తుల కోలాటాలు, నృత్యాలు, మేళ తాళాల నడుమ పుర వీధులగుండా శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. అనంతరం పవిత్ర గోదావరి నదీ తీరమైన ముళ్ల కట్ట బ్రిడ్జి సమీపంలోని గోదావరి నది వద్ద పోలీసుల భారీ బందోబస్తు నడుమ భారీ క్రైన్ల సహాయంతో గంగమ్మ ఒడిలోకి గణనాధులు చేరారు. నిమజ్జన ఏర్పాట్లు ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ పర్యవేక్షణలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ లడ్డూ రూ.లక్ష,వెయ్యికి దక్కించుకున్న మిర్యాల అశోక్ దంపతులు

**చండూరు,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**

చండూరులోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గణేష్ లడ్డూ వేలంలో మిర్యాల అశోక్ దంపతులు రూ.ఒక లక్ష వెయ్యికి వరసిద్ధి వినాయ కుని లడ్డును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గణేషుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని,చండూరు ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని, పాడి పంటలు,పశువృద్ధితో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అదేవిదంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా అధికారికంగా తనకు నియామక పత్రం అందజేసిన రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణకు,వూరె లక్ష్మణ్‌కు,జిల్లా ,మందల రెవెన్యూ డివిజన్‌కు చెందిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వైశ్యజాతి అభ్యున్నతికి కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవిమాత గుడి నిర్మాణ చైర్మన్ తేలుకుంట్ల



జానయ్య,సముద్రాల వెంకన్న, మంచుకొండ సంజయ్, సోమ నర్సింహ,కర్నాటి శ్రీనివాస్,తాడిశెట్టి వెంకన్న,సంతోష్, రాజశేఖర్,శ్రీధర్, తేలుకుంట్ల శ్రీను,జగ్గయ్య,శత్రయ్య, యాదయ్య,పోలా శ్రీను, మంచుకొండ శ్రీనివాస్, పాంపటి శ్రీనివాస్,సాగర్,మోహన్, చిన్న, శ్రవణ్,రాజకుమారి, కృష్ణలీల, సునీత, శ్రీదేవి,కళ్యాణి,షర్మిలి,శ్రీజ, క్రాంతి, రాధిక, మల్లిక, శోభారాణి, నందిని, అశ్విని,స్నేహ,సంధ్య, రజిత,సత్యవతి, పుష్పమ్మ, 2వ వార్డు కౌన్సిలర్ కీర్తి ,తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో భక్తి శ్రద్దలతో గణేష్ నిమజ్జన శోభయాత్ర

...గణనాధులకు ఘనంగా తొమ్మిదిరోజులపాటు ఘనంగా పూజలు
...అత్యధికంగా లక్ష 51 వేయి పలికిన లడ్డు ...కన్నుల పండగగా సాగిన శోభయాత్ర




**చింతపల్లి,16సెప్టెంబర్,ప్రభాతవార్త** :మండలంలోని పలు దేవాలయాలు, కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాథులను 9 రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు జరిపారు.గణనాధుని నిమజ్జన శోభాయాత్ర సోమవారం సాంప్రదాయ పద్దతిలో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు, మహిళలు ప్రత్యేక నృత్య ప్రదర్శనలో ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి



స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుని పెద్ద లడ్డు ఉప్పల మోహన్ లక్ష 25 వేలకు, చిన్న లడ్డును మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి 61 వేలకు స్వాధీనం చేసుకున్నారు.బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద పెద్ద లడ్డు లక్ష 51వేల రూపాయలకు వందనపు ఆంజనేయులు ,చిన్న లడ్డు 51 వేలకు తేరేటిపల్లి బాబు,పైసల దండను 21వేల రూపాయలకు రేణికుంట్ల వెంకటయ్య దక్కించుకున్నారు. యండగ్ అండ్ డైనమిక్ యూత్ అసోసియేషన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ వద్ద పెద్ద లడ్డు ఎల్లంకి యాదయ్య ధనమ్మ దంపతులు లాటరీ పద్దతిలో పొందారు. చిన్న లడ్డు గునుకుల హరీష్ రూప దంపతులు 73 వేలకు దక్కించుకున్నారు.బిసి కాలనీలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ గణేషుని వద్ద పెద్ద లడ్డు చేట్టిమళ్ల ప్రశాంత్ రమ 38వేల రూపాయలకు దక్కించుకోగా చిన్నలడ్డును భవాండ్లపల్లి చెన్నయ్య, స్వాతి దంపతులు 30 వేలకు దక్కించుకొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## భక్తి శ్రద్దలతో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**చింతపల్లి,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**



చింతపల్లి మండలం గడియగౌరారం అమ్మవారి గుడి దగ్గర ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జన శోభాయాత్ర సోమవారం సాంప్రదాయ పద్దతిలో భక్తి శ్రద్దలతో అంగరంగవైభవంగా నిర్వహించారు.చిన్నారులు మహిళలు ప్రత్యేక నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు నిర్వహించారు.అదేవిదంగా మండలం లోని పలు దేవాలయాలు, కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాధులను తొమ్మిదిరోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయులు ఉజ్జిని నరేందర్‌రావు,కంబాలపల్లి గిరి ,గుణమోని జంగయ్య,ఆదిరాల కృష్ణయ్య, వనం యాదగిరి, దాసపత్రి గోవర్ధన్, గోపాల్, వేణు, వెంకటనర్సింహారావు, ప్రభాకర్, సంతోష్‌రావు,సైదులు యాదవ్, గిరి,గ్రామ పెద్దలు,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రఘురామారావు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**చింతపల్లి,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**



గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని చింతపల్లి ఎస్ఐ యాదయ్య సూచించారు. సోమవాంర మండల కేంద్రంలోని చెరువుదగ్గర ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం ప్రాంతాన్ని ఎంపిడివో సుజాత, చింతపల్లి ఎస్ఐ యాదయ్య పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వహించు కోవా లన్నారు. గణేష్ మండపాల కమిటి సభ్యులు బాధ్యత తీసుకొని నిమజ్జన కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఊరేగింపులలో ఎట్టి పరిస్థితుల్లో డిజె సౌండ్ సిస్టంలు వినియోగించడానికి వీలు లేదని తెలిపారు. పోలీస్ శాఖకు కమిటి నిర్వాహకులు సహకరించి సమిష్టిగా నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని అన్నారు.

## లింగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఉషయ్య

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార** మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన ఉంద్ర లింగారెడ్డి తల్లి ఉంద్ర రాజమ్మ దశదిన కర్మ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.






## నవరాత్రి ఉత్సవాలలో ముగ్గుల పోటీలు

**చండూరు రూరల్,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**



గణపతి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మండలలోని కొండాపురం గ్రామంలో వినా యక మండపాల వద్ద మహిళలు ,విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలు పొందిన వారికి నిర్వాహకులు బహు మతులను అందజేశారు.ఈ కార్య క్రమంలో బరిగెల గ్రిష్మ, ధనలక్ష్మి, అక్షిత, కావ్యశ్రీ, వర్షిత, తేజశ్రీ, రిశిత, దీక్షిత, పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**చండూరు ,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**

బెల్టు షాపుల నిర్వాహకులపై సోమవారం చండూర ఎస్ఐ ఎన్.వెంకన్న ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. మండలంలోని పలు గ్రామాలలో తనిఖీ నిర్వహించి అక్రమంగా బెల్టు షాపులను నడుపుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. తనిఖీలో 19.21 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా అక్రమంగా మద్యం బెల్టు షాపులలో అమ్మితే వారిని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వెంకన్న తెలిపారు.

## బైబై గణేశా..


**చండూరు,16సెప్టెంబర్,ప్రభాతవార్త :**



చండూరు మండలంలోని అన్ని గ్రామా లలో 9 రోజుల నవరాత్రుల ఉత్సవాలు ముగించుకుని సోమవారం గణపతి దేవుని నిమజ్జనం చేసేందుకు ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో కృష్ణ నీటి కాలవలో గణపతిస్వామివారి నిమజ్జనాలు జరిగాయి. గణపతి స్వామివారి నవరాత్రుల కమిటి నిర్వాహకులు వారి లడ్డు వేలంలో భక్తులు వేలల్లో ,లక్షల్లో కైవసం చేసుకున్నారు. డిజెలకు పర్మిషన్ లేకపోవడంతో బ్యాండ్ ,సన్నాయి వాయిద్యాలతో గ్రామాలలో చెరువులు ఉన్నచోట గణపతి నిమజ్జనం చేశారు.గణేష్ శోభాయాత్రను పిల్లలు, మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు, జానపద గేయాలతో ర్యాలీగా బయలు దేరారు.నిమజ్జనం చేసే చెరువులు, కాలువలవద్ద గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ,మున్సిపల్ అధికారులు బందోబస్తు నిర్వహించారు. పోలీసులు ఎప్పటికప్పుడు పూర్తి పర్యవేక్షణలో ఉన్నారు.

## స్వరాజ్యం మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రానికి చెందిన రావర్తి స్వరాజ్యం సోమవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి , ఐతరాజు యాదయ్య, వడ్డెగోని నర్సింహ్మా, సట్టు సత్తయ్య, సమ్మద్, అచ్చాలు, సత్యనారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



*రామన్నపేట, సెప్టెంబరు16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వంద పడకలకు పెంచాలని కోరుతూ సోమవారం స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆద్వర్యంలో మండల కాంగ్రేస్ నాయకులు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతి పత్రాన్ని అందించారు. వెంటనే స్పందించిన మంత్రి వైద్య, ఆరోగ్య కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇందుకు సంబందించిన అవసరమైన నివేదికను అందజేయాలని ఆదేశించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గత బిఆరెస్ ప్రభుత్వ హయాంలో ఓట్ల కోసం ఆసుపత్రి భవనానికి హడావిడిగా శంకుస్దాపన చేసి కేవలం రాజకీయ లబ్దికోసమే తప్ప ఒక్కరూపాయి నిధులు మంజూరు చేయలేదని ఈ సందర్బంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం చిత్తశుద్దితో ప్రణాళికబద్దంగా ముందుకు వెళ్తుందని, గత ప్రభుత్వం ఎన్నికల ఓట్ల కోసమే రాష్ట్ర వ్యాప్తంగా శంకుస్దాపనలు, శిలాఫలకాల ఏర్పాట్లకే పరిమితమైదంన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్‌రాజిరెడ్డి, గోదాసు పృద్వీరాజ్, మాజీ ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎం.డి రేహాన్, నాయకులు ఎం.డి అక్రం, నోమలు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించని బానిసత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను అదికారికంగా నిర్వహించలేని బానిసత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిజెపి నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోని కాంగ్రెస్ పార్టీ భాషా ప్రాతిపదికన ఆరాష్ట్రంలో కలిసిన నాటి హైదరాబాద్ సంస్థానంలోని మూడు జిల్లాలలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. కానీ తెలంగాణలో మజ్లిస్ పార్టీకి భయపడి రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవం అధికారికంగా జరపడంలేదని నాటి నిజమైన చరిత్రను భావితరాలకు తెలియనీకుండా కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ రాక్షస పాలనలో అనేక చిత్రహింసలకు గురైన నాటి హైదరాబాద్ సంస్థానంలో మాజీ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లాబాయి పటేల్ సైనిక చర్యతో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటుతో 1948 సెప్టెంబర్ 17న విమోచనం జరిగి స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న ప్రజలు నాటి స్వాతంత్ర్యాన్ని పొందిన రోజున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించలేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నిజాం అకృత్యాలను తెలంగాణలోని ప్రతి పల్లెలో కోకొల్లలుగా ప్రజలు చెప్పుకంటారని, దశాబ్దాలుగా బిజెపి తెలంగాణవిమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 17న పోలీసులు నిర్బంధాలుచేస్తూ, లాఠీలను జులిపిస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయజెండాను ఎగురవేస్తూ పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో 2028లో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపిస్తామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సీతారం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు




*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి, దేశానికి తీరని లోటని ఆపార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం, చిన్నకాపర్తి, తాళ్ళవెల్లంల గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారం ఏచూరి సంతాప సభను సోమవారం నిర్వహించారు. ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఉన్నత కుటుంబంలో జన్మించిన ఏచూరి తనకున్న విజ్ఞానాన్ని దేశ ప్రజల కోసం ముఖ్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కార్మికులు, కష్టజీవుల కోసం పోరాడుతూనే ఉత్తమ పార్లమెంటరీగా చట్టసభల్లో దేశ ఐక్యత, ప్రపంచ శాంతి కోసం తనదైన శైలిలో పాలకులకు తగిన సహకారాన్ని అందించిన గొప్ప నాయకుడని చెప్పుకొచ్చారు. దేశంలో వామపక్షాలు, ప్రజాస్వామ్యవాదులను ఏకం చేయడంలో, కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సీతారం కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీనివాస్, మల్లం మహేష్, సీనియర్ నాయకులు పామనుగల్ల అచ్చాలు, కత్తుల లింగస్వామి, లడే రాములు, నకిరేకంటి రాములు, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, వీరమల్ల వెంకటేశం, లోడే విష్ణుమూర్తి, దేశపాక సైదులు, మోటె తిరుమలయ్య, పామనుగుల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాటి రామ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐఎం పార్టీ

*కేతేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా కేతేపల్లి మండల సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు 30 సంవత్సరాలు సుధీర్ఘంగా చెరుకుపల్లి గ్రామ సర్పంచిగా పనిచేసినటువంటి అమరజీవి కామ్రేడ్ గార్లపాటి రామ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి వారికి జోహార్లు అర్పించారు. ఆయన సతీమణి గార్లపాటి సుగుణమ్మని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎం జిల్లా కమిటి సభ్యులు కామ్రేడ్ బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ నిజాం కాలంలో బాంచన్ దొరా నీ కాల్మొక్తా అన్న మట్టి మనుషుల చేత బందుకు పట్టించి గడీల దొరలను పల్లెల నుంచి పట్నానికి ఉరికించిన సంఘటనలు కొనియాడారు. 4వేల మంది తమ ప్రాణాలను బలిదానం గావించి 3వేల గ్రామాలలో ప్రజారాజ్యాలు నిర్మించి పది లక్షల ఎకరాల భూముల్ని పంచినటువంటి ఘనత కమ్యూనిస్టులదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, పార్టీ సీనియర్ నాయకులు కోట లింగయ్య, లెగిసెట్టి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



## నవరాత్రి పూజలు నిర్వహించిన అర్చకునికి సన్మానం



**నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని మాండ్ర గ్రామంలో వివిధ ఉత్సవ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తిశ్రద్ధలతో వేద మంత్రాలతో నిష్టగా నిర్వహింప చేసినందుకు గాను కృతజ్ఞతగా గ్రామ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మా చార్యులను గ్రామానికి చెందిన గణేష్ యూత్, సుభాష్ యూత్, నేతాజీ యూత్ వారు ఆయనను ఘనంగా సన్మానించారు.సోమవారం నిమజ్జనం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శోభా యాత్ర సందర్భంగా ముందుగా ఘనమైన పూజలు జరిపించిన అర్చకులకు సన్మానం నిర్వహించి శోభాయాత్రలను ప్రారంభించారు.కార్యక్రమాలలో మాజి సర్పంచ్ దొంద రమేష్ సౌమ్య, యాళ్ళ జలంధర్ శ్యామ పావని యాళ్ళ శ్యామ్, సుందర్ రెడ్డి, గురుజ రాములు, రాజేశ్వరి, అలుదాసు మహేశ్, రవి, రాజు, దొంద మహేశ్, సద్దల లింగయ్య, యాట ఉపేందర్, స్వామి, కట్టంగూరు రాములు, ప్రజ్ఞాపురం లింగస్వామి, రాజు, శివ, మల్లెబోయిన మల్లేష్, శ్రీకాంత్, తరాల నవీన్, గుండు ఉపేందర్, ఉత్తరపల్లి మణికంత, పంగ అనిల్, అకిల్, అజిత్, సిరిపురం భార్గవ్, భరద్వాజ, వనం నరేందర్, శ్రీకాంత్, జేరిపోతుల నరేష్, మెట్టు రాములు, నాగరాజు, బండ శంకర్ రెడ్డి, శంకర్, పున్న దశరథ, చొల్లేటి ఉపేందర్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కర్ర ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించిన దైద రవీందర్, బోళ్ల వెంకట్‌రెడ్డి

*కేతేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం బొప్పారం మాజీ సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యానికి గురవడంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్సీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి పరామర్శించారు. వీరితోపాటు కేతేపల్లి మాజీ ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల జీవన్‌రెడ్డి సింగిల్ విండో డైరక్టర్ కేశయ్య బొప్పారం గ్రామశాఖ అధ్యక్షుడు శివయ్య, కాసనగోడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీను కిరణ్ అనిల్ బోసు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, కుంచం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాలనీలో రూ. 61వేలు పలికిన వినాయకుడి లడ్డూ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటి, కాలనీవాసుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి చేతిలోని పవిత్రమైన లడ్డూకు నిర్వాహకులు సోమవారం వేలం నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) బొడిగె యాదయ్య సరిత దంపతులు రూ. 61వేలు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఆయనకు శాలువా కప్పి లడ్డూను అందజేశారు. అనంతరం వినాయకుడి శోభయాత్రను మహిళల కోలాటం, చిన్నారులు, యువత నృత్యాల మధ్యన గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న నక్కలగండి ప్రాజెక్టుకు మంత్రులు రాక



...ఎస్ఎల్బిసి ప్రాజెక్టును పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్
..మంత్రులు దిగే హెలీపాడ్ ప్రదేశం పరిశీలన

**చందంపేట,16సెప్టెంబర్,ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పెండింగ్ పనుల పరిశీలనలో భాగంగా చందంపేట మండలంలోని నక్కలగండి ప్రాజెక్టు కు ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నట్లు దేవర కొండ శాసన సభ్యులు బాలు నాయక్ తెలిపారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ఎడమగట్టు టన్నెల్ ప్రాజెక్టును సందర్శించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆర్అండ్బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడి,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ,అదేవిదంగా ఉమ్మడి నల్లగొండ శాసన సభ్యులు,శాసన మండల సభ్యులు పాల్గొననున్నారని తెలిపారు.వారి రాక సందర్భంగా సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని మన్నేవారిపల్లి దగ్గర ఎస్ఎల్బిసి పెండింగ్ ప్రాజెక్టును ఎమ్మెల్యే సందర్శించి ,పార్టీ శ్రేణులు,అధికారులతో కలిసి సభస్థలాన్ని ,హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బాలు



నాయక్ మాట్లాడుతూ కరువు పీడిత నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న దశాబ్దాల కల ఇంకా మిగిలిందని రైతుల కల నెరవేరేలా 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పునులు మొదలయ్యాయని అన్నారు.నిర్ణీత గడువులోగా పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పనులు ఇప్పటికీ అతీ గతి లేకుండా పోయిందని ,బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో ఉన్నా ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు.నక్కలగండి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన జరిగిందని,నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగు తాగు నీరు అందించేవిదంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు ,దేవరకొండ ఆర్డీవో రాముల, నాయకులు ,మాజి ఎంపిపి గోవింద్ యాదవ్, మాజి మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,ఎండి సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ చందంపేట మండల అధ్యక్షులు బద్య నాయక్, సాయి రాథోడ్,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# నాటి సాయుధ పోరాట నిలయాలు...నేడు విద్యాలయాలు





**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి కేంద్రంగా రజాకార్లకు నాయకత్వం వహించిన సయ్యద్ మక్బూల్ గ్రామంలోనే నివాసం ఏర్పాటు చేసుకొని అరాచకాలు కొనసాగించాడు. ఇందుకుగాను గ్రామంలోనే తన అవసరాలకు అను గుణంగా భవనాన్ని నిర్మించుకున్నాడు. ఈ భవనం నిర్మించే సమయం లో పునాదుల్లో మహిళలను సజీవంగా పాతి పెట్టినట్లు గ్రామస్తులు చెబుతుంటారు. తెలంగాణ విమోచనం అనంతరం మక్బూల్ పై సాయుధ పోరాట యోధులు, వివిధ గ్రామాలకు చెందిన యువకులు దాడి చేయడంతో తప్పించుకున్నాడు. అనంతరం మక్బూల్ ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అందులో ప్రస్తుతం ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నారు.

**పెద్దకాపర్తిలో నాటి పోలీస్ స్టేషన్...**

స్వాతంత్ర్యానికి ముందే చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. తెలంగాణ విమోచనం కోసం పోరాటం చేసిన అనేక మందిని ఈ పోలీస్ స్టేషన్‌లోనే నిర్బంధించి అక్కడి నుంచి వరంగల్ లేదా ముషీరాబాద్ జైలుకు పంపేవారని అప్పటి ఉద్యమకారులు చెబుతుంటారు. ఈ పోలీస్‌స్టేషన్ భవనంలో ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:** వినాయక నిమజ్జన వేడుకలు సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద నల్లగొండ జిల్లా కేంద్రంలో కొలువైన గణనాధుల అదే సాగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భారీ బందోబస్త్ నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన వేడుక లను పలు శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు 3రోజుల పాటు 14వ మైలు వద్ద నిమజ్జనానికి సంబందించిన విధులను నిర్వహించే అయా శాఖల అధికారులను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ ఆదేశాల మేరకు షిఫ్ట్‌ల వారిగా డ్యూటీల్లో నియమించారు. 2 భారీ క్రేన్లు, పోలీస్, రెవిన్యూ, విద్యుత్, ఆరోగ్య శాఖ మత్స్య శాఖ పంచాయతీ రాజ్, మున్సిపాల్ అదికారులు విదుల్లో నిమగ్నమయ్యారు. రాత్రి 7 గంటల నుంచి 14వ మైలుకి ఒక్కక్కటి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి చేరుకున్నాయి. అంతకు ముందు యువకులు కేరింతలు, డప్పుచప్పట్లు, బాంబుల మోతలు, నృత్యాలతో గణనాధుని శోభయాత్ర ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో సుజాత, సీఐ జనార్దన్‌గౌడ్, మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అదికారులు ఏఈలు బాలునాయక్,



గోపినాథ్, సైదులు, మారయ్య, కల్పన, రాజునాయక్, రామకృష్ణ, సరేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**సర్కిల్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్త్:** హాలియా సీఐ జనార్దన్‌గౌడ్ అధ్వర్యంలో నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ నిర్వహించారు. సర్కిల్ ఎస్.ఐ.లు సతీష్‌రెడ్డి, గోపాలరావు, ప్రసాద్‌తో పాటు మరో 50 మంది పోలీస్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించారు.

## ఫ్లెక్సీని చింపిన గుర్తు తెలియని వ్యక్తులు

-రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే ఇలాంటి విఘాతాలు



**నల్లగొండ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ఫ్లెక్సీని చింపి వేయడం సోమవారం కలకలం రేపింది. గతంలో ఎన్ఎస్‌యుఐ నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేసి ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఉన్న షేక్ జహంగీర్ ఫ్లెక్సీ ని గుర్తు తెలియని దుండగులు చింపి వేశారు. తన రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే ఇలాంటి విఘాతాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. రాజకీయ పరంగా ఎదుర్కొనే శక్తి లేకనే ఇలాంటి చిల్లరచేష్టలు చేసి రాక్షస ఆనందం పడే వారికి త్వరలో బుద్ధి చెప్తామన్నారు. తన ఫ్లెక్సీ చించిన ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని టౌటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు


డిండి, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త



గణేష్ నిమజ్జనం నేపథ్యంలో మండలకేంద్రంలోని డిండి చెరువువద్ద ఏర్పాట్లను మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ డానియేల్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారికి జంగయ్యకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. అందుబాటులో ఉంటూ క్రేన్లను ఏర్పాటుచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు.

## కల్యాణలక్ష్మి పేదలకు వరం : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

పెద్దవూర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:



కల్యాణలక్ష్మి పేదలకు వరమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యా లయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత ం కృషి చేస్తుందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్ యేయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్ న్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ సరోజ పావని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, గుంటుక వెంకట్ రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, కిలారి మురళి, హైమద్ ఆలీ, కోట అంజయ్యయాదవ్, ఊరె వెంకన్న, నాయకులు,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## రాజమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన రావర్తి రాజమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మండల గౌడ సంఘం నాయకులు ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో అచ్చాలు, శ్రీనివాస్,ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

# వైభవంగా శోభయాత్ర..ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం



**-రూ.176116 పలికిన గణేష్ మార్కెట్ లడు..**

**-మట్టి ప్రతిమల ఏర్పాటును ప్రోత్సహిద్దాం: ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి వేడుకలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మిర్యాలగూడ నియోజక వర్గంలోనేఅ త్యంత వైభవంగా గణేష్ మార్కెట్లో నవరాత్రి ఉత్సవాలు నిలిచాయి. 49వ వార్షికోత్సవ వేడుకలు పు రస్క రించుకొని 19 ఫీట్లభారీ వినాయక విగ్రహాన్ని కమిటి సభ్యులు ఏర్పాటు చేశారు. స్వామి వారి కుడ చేయి దీవిస్తున్నట్లు, అంజనేయస్వామి విగ్రహం గుండెచీల్చి సీతా రాముల దర్శనం కల్పిం చడంతో వేలాదిమంది దర్శ నం చేస ుకున్నారు. నిమజ్జనం సందర్భంగా లడ్డు వేటం పాట నిర్వ హించగాగుడిపాటి నవీన్ అనే వ్యాపారవేత్త రూ .1,7 6,116లకు దక్కిం చుకున్నాడు. మిర్యాలగూడ ఎవె ్మల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ము న్సిపల్‌చైర్మన్ తిరునగ రు భాంగ్గఎ ల్లు ప్రత్యేక పూజల అనంతరం అలయ చైర్మన్ తిరునగరు శ్రవణ్ అధ్వర్యంలో ప్రధాన వీధుల్లో శోభాయాత్ర ఘనంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో పోలీస్‌లు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐలు కోట కరుణాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు సుధీర్‌కుమార్, కృష్ణయ్య, బండి మోహన్‌బాబుయాదవ్, చల్లా శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని గణేష్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన గణనాధుని శోభాయాత్రను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా భక్తులను ప్రోత్సాహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం కోదండ రామాలయంలో జరిగిన గణేష్ నవరాత్రి ముగింపువేడుకలకు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిలని అరాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌని ్సలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణ ుగోపాల్‌రెడ్డి, నాయకులు పైడిమర్రి నర్సింహ్మారావు, రంగా శ్రీధర్, పైడిమర్రి సురేష్, పండిత్‌రెడ్డి, ఇంద్ర దసేనారెడ్డి, దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రమే ష్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, రాజు, శివ, మదన్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టపల్లి వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

*మఠంపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి కృష్ణానది వద్ద గణేష్ నిమజ్జనాలు కొనసాగుతునా ్నయి. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో విగ్రహాలన్ను కృష్ణానదిలో నిమజ్జ నం చేసేందుకు విగ్రహాలు తరలి వచ్చాయి. బ్రిడ్జిపై నుండి క్రేన్ సహాయంతో విగ్రహాలను నదిలో నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు విగ్రహం వెంట పోలీసులు 5 గురిని మాత్రమే అనుమతిస్తున్నారు. నిమజ్జ న ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అర్యవైశ్యుల గణేష్ విగ్రహ నిమజ్జన శోభాయాత్ర, కోలాట భజనలతో, భక్తి విభావరి కార్యక్రమాల తో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్య క్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రూ॥ 1,20,000 ధర పలికిన లడ్డూ వేలం పాట

*ప్రభాతవార్త, సూర్యాపేట*



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని లడ్డూను భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డూ వేలంపాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రం బొడ్రాయి బజార్‌కు చెందిన కొత్తూరు సందీప్ లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును సోమవారం వేలం పాటలో దక్కించుకున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా, ఘనంగా నిర్వహించుకోవడం హర్షనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరి రాఘవాచార్యులు, భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజు, రుక్మారావు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు భానుపురి ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి

**- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి నరసింహారావు**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని హుజూ ర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసు పులేటి నరసింహారావు సోమవా రం కోరారు. ఇటీవల ప్రబ లు తున్న విష జ్వరాలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి రుగ్మలతో పూర్తి స్థాయిలో అధిక ారుల పర్యవేక్షణ లేక విద్యార్థులు వ్యాధుల బారిన పడు తున్నారని, ఫుడ్ ఎాయి జన్‌తో కూడా ఎంతో మంది అస్వస్థతకు గురయా ్యరని, ప్రతి 15 రోజులకొకసారి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమీక్షించాలని కోరారు. వసతి గృహాల్లో, గురు కులాల్లో నాణ్యమైన భోజన వసతులు, పరిశు భ్రమైన మరుగుదొడ్లు, మంచినీటి వసతి, ప్రత్యేక నిఘా, భద్రత ప్రయోజనాల కోసం సిసి కెమెరాలు అమర్చాలని, అత్యవసర మందులు, పారామెడికల్ సిబ్బందిని నియమించి వ్యాధుల నియంత్రణకై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.

# వినాయక నిమజ్జనంలో కలెక్టర్ దంపతులు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ దంపతులు పూజ అనంతరం నిమజ్జనానికి స్వయంగా తీసుకవెళ్లి సద్దుల చెరువులో నిమజ్జనం చేసిన కలెక్టర్ దంపతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తులు యంత్రాంగపు సూచనలను పాటిస్తూ దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి విఘ్నాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరుపుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. నిమజ్జన కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు అయాజ్, శ్రావణ్ క్యాంపు కార్యాలయ సిబ్బంది అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ మండలంలో లడ్డు రికార్డ్

*మోత్కూ ర్ ప్రభాతవార్త:*

మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో రెడ్డి యూత్‌ల ఆధ్వర్యంలో గణేశుని ఉత్సవాల్లో సోమవారం నిర్వహించిన లడ్డు వేలంలో మండలంలోని రికార్డు స్థాయిలో రూ.1,00,116కు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల నాయకులు అండం రజిత రాజిరెడ్డి వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. మోత్కూర్ మండలంలో రికార్డు స్థాయిలో వేలం ప్రకటనలో లడ్డుని దక్కించుకున్న అండం రాజు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీల్లో సత్తా చాటిన నల్లగొండ జిల్లా బాలికలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బేస్బాల్ పోటీలు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించారు. అందులో రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీల్లో బాలికలు తుదిపోరులో నిజామాబాద్ బాలికల జట్టుపై జిల్లా బాలికల జట్టు విజయం సాధించి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని జిల్లా బేస్బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పాశం నర్సింహారెడ్డి, అధ్యక్షులు అమరావతి సైదులు, కార్యదర్శి చిర మల్లేష్‌యాదవ్‌లు తెలిపారు. సోమవారం స్థానికం వారు విలేకర్లతో మాట్లాడుతూ 5వ తెలంగాణరాష్ట్ర జూనియర్ అంతర్ జిల్లా బేస్బాల్ ఛాంపియన్షిప్-2024 పేరిట నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 14,15,16 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలుర, బాలికల అంతర్ జిల్లా బేస్బాల్ పోటీల్లో 20 జట్లు పాల్గొనగా బాలికల విభాగంలో ద్వితీయస్థానం సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలను బేస్బాల్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్వేత,కోశాధికారి చిన్న కృష్ణ, బాలికల విభాగం కోచ్ ఎం.మౌనిక, జట్టు మేనేజర్ సరితలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలుర కోచ్ రవి,టెక్నికల్ అఫీషియల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి

### రూ.80,116 పలికిన లడ్డు వేలం పాట

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల్లో అందమైన మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు భక్తులుభక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంతోష్‌నగర్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొని రూ.80,116లకు వినాయక లడ్డూవేలం పాటలో కైవసం చేసుకున్న ఉట్కూరి రాంరెడ్డి దంపతులను 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి కమిటి సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి జానకీరామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని,మండపాల వద్ద కమిటి సభ్యులకు నిమజ్జన విషయంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై వివరించారు. అనంతరం భారీగా గణేషునికి శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, బోనాల సైదిరెడ్డి, రావు శేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, కొండల్, రాహుల్, మధు, వినయ్, అనిల్, అలుగుబెల్లి వెంకట్, వెంకట్‌రెడ్డి, సురేందర్, పవన్, శ్రీరాములు, శ్రవణ్, హరిప్రసాద్, అంజయ్య, సుదర్శన్, రవీందర్‌రెడ్డి, కోల శ్రీను,మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతుతండాలో ఏర్పాటు చేసిన లంబోదరుడి(వినాయకుడు) ముందు ఉంచిన పవిత్రమైన లడ్డూ ధర భారీగా పలికింది. అదే తండాకు చెందిన మాలోత్ విజయ్‌నాయక్‌రూ.68,116 పాట పాడి లంబోదరుడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌మాలోత్ దశరథనాయక్, మాజీ సర్పంచ్ రవీందర్, జబ్బార్, బాల, శంకర్, భద్రు, రవి, రమేష్, నాగు, శ్రీరాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మకాలనీ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తా

### -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో అవాస ప్రాంతమైన 6వ వార్డు పరిధిలోని అన్ని లే-అవుట్‌లలో కనీస వసతుల కల్పనతో పాటు, మౌళిక సదుపాయాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరమ్మకాలనీలోని 4వ లే-అవుట్‌లో ఇటీవ కురిసిన వర్షాలతో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో సాగర్ నీటితో పాటు వర్షపు నీరు ఇండ్లమీదికి వచ్చిందని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానిక కాలనీవాసులు సమస్యను ఆయన దృష్టికితీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి కాలనీవాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి కృష్ణ, పార్టీ నాయకులు పల్లె భాస్కర్‌రావు, కాలనీవాసులు చంద్రయ్య, సాంబయ్య, అశోక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనాలకు గజ ఈత గాళ్ల ఏర్పాటు

నాగార్జునసాగర్ 16 (ప్రభాతవార్త)

జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలకు గజ ఈత గాళ్లను ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితరెడ్డి. సోమవారం నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలించారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు హైదరాబాదు నల్గొండ పరిసర ప్రాంతాల నుండి భారీగా గణేష్ నిమజ్జనాలకు వచ్చి చేరుతుండడంతో గజ ఈతగాళ్లను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం జిల్లా అధికారి చరితరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల గణేష్ నిమజ్జనాలకు గత ఈతగాళ్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలని నిమజ్జనాల వద్ద ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ, కార్యదర్శి తాతీలు, నూకరాజు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

మోతె,16సెప్టెంబర్,(ప్రభాతవార్త):

అన్ని దానాలకన్నా అన్నదానం మహా గొప్పదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్‌రెడ్డి ,గ్రామ నాయకులు,భక్తులు,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రమేష్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎడ్ల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలనువి నృతంగా ప్రచారం చేసి బిజెపి పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన అధిష్టానం నేతలకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గ్యాస్ సబ్సిడీ ప్రోసిడింగ్ పత్రాలు పంపిణీ

నాగార్జునసాగర్ 16 (ప్రభాతవార్త)



ఆరు గ్యారెంటీల పథకాలలో భాగమైన మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పైలాన్ సంఘమిత్రలో నిర్వహించిన కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ పాల్గొని గ్యాస్ సబ్సిడీ ప్రోసిడింగ్ పత్రాలను అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ.500 కే సిలిండర్ అందిస్తుందని అభయహస్తంను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఈఓ వెంకటయ్య, తిరుమలకొండ శ్రీను, కృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ శోభాయాత్ర

మోతె,16సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో గణేష్ శోభాయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు పులుముకుని సంబరాలు చేశారు. గణేష్ విగ్రహాన్ని గ్రామాల్లో పుర వీధులలో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ,ఉత్సవ విగ్రహ కమిటీ నిర్వాహకులు,భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజాపాలనకు ఏర్పాట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట



సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నేడు తెలంగాణ ప్రజా పాలన నిర్వహణ ఏర్పాట్లు సిద్దం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ముందుగా అమరవీరులకు నివాళులరి ్పస్తారు. ఆ తర్వాత జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, ముఖ్య అతిథుల ప్రసంగాలు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును ముఖ్యఅతిథి సందర్శిస్తారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు సిద్ధం చేశారు.

# ఘనంగా గణేష్ శోభాయాత్ర

పెన్‌పహాడ్ ,16సెప్టెంబర్,ప్రభాతవార్త :



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో మహాగణపతి శోభాయాత్రలో ప్రముఖ పారిశ్రామికవేత్త , రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు సతీమణి సునీత పాల్గొని గణేష్ ఉత్సవాల ముగింపు శోభయత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ భక్తులతో కలిసి సంబరాలు చేశారు. విగ్రహాన్ని పురవీధులగుండా భాజా భజంత్రీల నడుమ నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిరియాల సతీష్,మోదాల నాగేష్; అనంతుల సతీష్, సింగం వినోద్, గడ్డం సతీష్,బుచ్చయ్యచారి,కొండమీది వీరాంజనేయులు, కట్టెల వీరయ్య, అంజనపల్లి సుధాకర్,కట్టెల విజయ్‌కుమార్, ఉప్పల నాగరాజు, రాంపంగు నాగేంద్రబాబు, సారధి,సందీప్,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గంధం మల్ల గ్రామంలో గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని పెద్దమ్మ గడ్డ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాప కనకయ్య, శాప శ్రీశైలం, సాగర్ల ప్రవీణ్, కలకుంట్ల శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని మసాన్ పల్లి గ్రామానికి చెందిన బొంత యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి చిన్న యాదగిరి, బత్తిని నర్సయ్య, సింగారం మల్లయ్య, గుబ్బ మురళీ, ఆలకుంట్ల రాజు, పాలడుగు నర్సింహా, పాలడుగు దేవ, బొంత బాలయ్య, బొంత కిష్టయ్య, బొంత యాదగిరిలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు ఇబ్రహీంపురం, గంధమల్ల గ్రామాల్లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలకు అండగా శ్రమ జీవులకు అండగా ఎర్రజెండా భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలు వెల కట్టలేని వని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం అంజయ్య, గుజ్జుక మహిపాల్, కలకుంట్ల సత్యనారాయణ, లింగాల ఇస్తారి, బత్తుల కుమారస్వామి, సర్లింగల రమేష్, బండారి రాజు, గడిపే యాదగిరి పాల్గొన్నారు.

# ఆటో, క్యాబ్, డ్రైవర్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఈనెల 22, 23న కొత్తగూడెంలో జరిగే ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయుటకై జిల్లా నుండి డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన 10 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా 22వ తేదీన మొదటి రోజు భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, ఈ బహిరంగ సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఏఐటియూసీ జాతీయ నాయకులు వివిఎస్.బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్(రాణా), సామల భాస్కర్, తారాల ఉపేందర్, నర్సింహా, గుర్రాల శ్రీను, రామకృష్ణ, భూపాల్ రెడ్డి, తుమ్మల పాండు, వెంకటేష్, శ్రీకాంత్, సాయి, స్వామి, సత్యనారాయణ, శ్రీశైలం, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.






# విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

## ట్రాన్స్‌కో ఎస్ఈ ఫ్రాంక్లిన్

మోతె,16సెప్టెంబర్,ప్రభాతవార్త:



వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయంపై రైతులు మామిళ్లగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆదివారం చేపట్టిన ఆందోళనకు సోమవారం ట్రాన్స్‌కో ఎస్ఈ ఫ్రాంక్లిన్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించారు.ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.విద్యుత్ సరఫరాలోసమస్యలపై ఏఈ శాంతిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాటక సమాజాల సమైక్య జిల్లా కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శిగా

## దనియాకుల వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,16సెప్టెంబర్,ప్రభాతవార్త :



తెలంగాణ నాటక సమాజాల సమైక్య సూర్యాపేట జిల్లా కార్యని ర్వహణ ప్రధాన కార్యదర్శిగా పెన్‌పహాడ్ మండలం నాగుపాటి అన్నారం గ్రామానికి చెందిన సీని యర్ జర్నలిస్ట్ దనియాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు తెలంగాణ నాటక సమా జాల సమైక్య రాష్ట్ర ఉపా ధ్యక్ష ులు,సంఘం ఎన్నికల అధికారి పులి కృష్ణయ్య తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణ ఫాన్స్ మర్చంట్ కళ్యాణ మండపంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మూరి వెంకటేశ్వర్లు,బక్క పిచ్చయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంటి పిచ్చయ్య,నల్లగొండ జిల్లా కోశాధికారి పుల్లభట్ల లక్ష్మీనారాయణశర్మ, ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్,బాశపల్లి యాదగిరి, దాసరి సత్యం,తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న నోమల భగత్

త్రిపురారం,16సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు చింతల నారాయణ దశదిన కర్మ సోమవారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ గ్రామీణ అనుభవ వైద్యులుగా మండలంలో సుపరిచితులైన నారాయణ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ ఛైర్మన్ కామర్ల జానయ్య, జాల సత్తయ్య,మడుపు వెంకటేశ్వ ర్లు,రాంబ ాబు,నాగయ్య,ఎల్లయ్య, అంజయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర ఉపాళి నేనే విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ

## -కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు (ప్రభాతవార్త):

జంబూద్వీప ఆదికవి, బహుజన పాటల రచయిత ఎర్ర ఉపాళి నేనే విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ, కరపత్రం ఆవిష్కరణ యువకవి భైరపాక స్వామి అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ, మెయిన్ రోడ్డుపై ఎర్ర ఉపాళి విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ, కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ఉద్యమకారులు, కవులు, రచయితలు పాల్గొని మాట్లాడారు. జంబూద్వీప ఆదికవి, బహుజన పాటల రచయిత ఎర్ర ఉపాళి నేనే విగ్రహ ప్రతిష్టాపన ఆలేరులో చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. రాబోయే తరానికి ఉపాళి సాహిత్యం అందించడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగు భూపతి, కందుల శ్రీకాంత్; కందుల శంకర్, మోత్కూర్



ఐలయ్య, కందుల రామన్, బాకీ ఆనందం, క్యారెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాములు, ఎర్ర ఉపాళి తనయుడు రచయిత, గాయకుడు ఎర్రసూర్య నేనే తదితరులు పాల్గొన్నారు.

# 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూర్ 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినంగానే ప్రజలు భావించాలని పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి అన్నారు. మండల పరిధిలోని మేడికుంటపల్లిలో సీపీఐ(ఎంఎల్) ఎన్‌డీఆర్ ఆధ్వర్యంలో విద్రోహదిన కార్యక్రమం కొత్తపేట చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంగ రవి మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, 3 వేల గ్రామాలు, 10 లక్షల ఎకరాలను బడా భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్న క్రమంలో నిజాం రాజు నెహ్రూ, పటేల్తో కుమ్మక్కయి నఊరవజా ఉద్యమకారులను, పోరాట వీరులను వేటాడి కాల్చివంపారని, పాలకులు అసలు చరిత్రను వక్రీకరిస్తూ విలీన దినోత్సవం, విమోచన దినోత్సవం పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినంగానే ప్రజలు భావించాలని, నాటి పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వస్పరి బాల మల్లేశం, జన్నె మల్లేష్,




ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, జిల్లా నాయకులు కొత్తపేట విజయ, పార్టీ నాయకులు మౌలయ్య, స్వామి, బల్ నర్సయ్య, మహేష్, సత్తయ్య, అంజమ్మ, బాలమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం

## -సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

గుండాల (ప్రభాతవార్త):

రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం గుండాల మండలం సుద్దాల గ్రామంలో బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఊరు పేరుని



ఇంటిపేరుగా మార్చుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజలను చైతన్యవంతులు చేయడానికి సుద్దాల హనుమంతు ఎనలేని కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో పాల్గొని వీరోచితంగా పోరాడి అమరులైన సింగారపు మల్లయ్య, పాల్వాయి రామిరెడ్డి, రావులకోలు నరసయ్య స్థూపాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర, చెక్కా వెంకటేష్, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, నాయకులు పడకండి సత్యనారాయణ చారి, ఉప్పుల కొమురయ్య, బోయిని బక్కయ్య, ఆంద్రయ్య, శీను, చంద్రయ్య, స్వామి, ఎస్.స్వామి, పుల్లయ్య, శ్రీశైలం, సూరిగెల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

ఆలేరు (ప్రభాతవార్త):

సీఎం సహాయ నిధి పేద కుటుంబాలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు న్యూస్ శాంతినగర్ కాలనీకి చెందిన పదతం మెరియాకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, వట్టిపల్లి రాజు, కూళ్ల సిద్దులు, జెట్టా సిద్దులు, వట్టిపల్లి లక్ష్మణ్, పల్లె శ్రీను, జాషువా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

## -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

ఆలేరు (ప్రభాతవార్త):




నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేటి బీజేపీ ప్రభుత్వం వక్రీకరిస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ పట్టణ మహాసభ ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ.. వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత పోరాటాలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్, పట్టణ కార్యదర్శి భోనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్, మాదాని నవీన్, యాట సందీప్, ఆలేటి రాము, ఎండి అఖిల్, యాసారపు ప్రసాద్, గాడిపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

ఆలేరు (ప్రభాతవార్త):



భక్తి శ్రద్ధలతో ప్రజలు గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దూద రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రం కులంపాక గ్రామంలో శ్రీ భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ గౌడ్, బొమ్మన కార్తీక్ గౌడ్, భైరి నర్సింలు, నలగోని బలరాం గౌడ్, కుమ్మరిండ్ల బాలనర్సయ్య, శ్రీధర్, గడ్డమీద రాజు, శంకర్, బెదురబోయిన సిద్ధిరాములు, శంకర్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు ఘనంగా ముత్యాలమ్మ జాతర

**- ముత్యాలమ్మ, అంకమ్మ, మద్దిరావమ్మ తల్లులకు పూజలు**

**- ప్రభలతో ఊరేగింపు, నైవేద్యం బోనాలు సమర్పించి పూజలు**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో హైద్రాబాద్ బోనాల తర్వాత అతిపెద్ద బోనాల పండుగ ముత్యాలమ్మ జాతర రెండవ రోజు ముత్యాలమ్మ, అంకమ్మ, మద్దిరావమ్మ తల్లులకు సోమవారం నూతన పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు హుజూర్‌నగర్ పట్టణంలో భారీగా జరిగే గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర రెండవ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచే బారులు తీరి అమ్మవార్లను దర్శించుకొని నైవేద్యం, బోనాలు సమర్పించారు. సాయంత్రం వేళ రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల మీద ప్రభలను అలంకరించి మూడు ముత్యాలమ్మ గుడుల చుట్టూ ప్రదక్షణలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కోడిపుంజులు, మేకపోతులను బలి ఇచ్చి ఎక్కువ సంఖ్యలో భక్తులు ప్రతి ఏడు మాదిరిగా ఈ ఏడాది తమ భక్తిని చాటుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జాతర కోసం వచ్చిన మహిళ భక్తులు ప్రత్యేకంగా బోనాలతో గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి తాము కోరుకున్న కోర్కెలు తీర్చాలని గ్రామ దేవత ముత్యాలమ్మను వేడుకున్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయగా గుడి వద్ద భక్తులకు క్యూ పద్ధతిలో వచ్చి దర్శనం చేసుకునే విధంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి పెద్దలు దొడ్డా నరసింహారావు, తండు ప్రసాద్, బెల్లంకొండ అమర్‌గౌడ్, పేరం నర్సింహ, మధు, ఇతర కులపెద్దలు, స్థానిక నాయకులుపాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## కాంగ్రెస్ కార్యకర్తకు చేయూతనందించిన మోతీలాల్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



పాలకీడు మండలం మునొద్దు సింగారంకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ హిమాన్ ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతుండగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్ సోమవారం ఎంపిపి భూక్య గోపాల్‌తో కలిసి పరామర్శించి కుటంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గ్రామంలోని గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నీమా నాయక్, కాంగ్రెస్ నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి, సిహెచ్.కోటయ్య, రావుల కోటయ్య, రాజ మహ్మద్, నకరకంటి జాన్, పిడమర్తి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్**

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఎండిపోతున్న నారుమళ్లకు నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో నీరు లేక ఎండిపోతున్న వరినారుమళ్లను పరిశీలించి రైతులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం పేరుతో పేపర్ ప్రకటనలకే పరిమితమైందని క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. వర్షాల వల్లకాలువ కట్టలు, చెరువు కట్టలు తెగి నీరందక రైతులు వేసిన నారుమళ్లు ఎండిపోతున్నా ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందన్నారు. వెంటనే గండ్లను పూడ్చిరైతులకు నీరందించాలని డిమాండ్ చేశారు. అనేకచోట్ల వర్షాల వల్ల కూలిపోయిన విద్యుత్ స్థంబాలను పునరుద్ధరించాలని, రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మదూరి నర్సింహాచారి, పారుపల్లి శ్రీనివాస్, అనిమిరెడ్డి, ఉస్తేల సైదిరెడ్డి, షేక్ ఖాసిం, శాఖమూరి కృష్ణమూర్తి, కట్ట చినగోపాల్‌రావు, తేనె సీతారాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలను అరికట్టేందుకు శ్రద్ధగా భారీగా చెట్లను పెంచాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమలో సోమవారం ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛతా ఏసేవ కార్యక్రమంలో భాగంగా భారీసంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను అరికట్టేందుకు, అతివృష్టి అనావృష్టిని నివారించేందుకు సకాలంలో వర్షాలు కురిసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధగా భారీ సంఖ్యలో మొక్కలను నాటి చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా మొక్కలను ప్రత్యేక శ్రద్దతో నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు, మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, అప ్పలరాజు, సూర్యనారాయణరాజు, పర్సనల్ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, ఏజిఎం శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులుపాల్గొన్నారు.

# శోభాయమానంగా గణేష్ శోభాయాత్ర

*నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో, పాల్వాయి రమేష్ దుకాణంలో, వెంకటరామా టాకీస్ వద్ద నిర్వహించిన గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం గణేష్ శోభాయాత్రను శోభాయమానంగా నిర్వహించారు. శ్రీకోదండ రామాలయంలో నిర్వహించిన వేలంపాటలో లడ్డునుమాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ.40,516లకు, కలశం జగన్ మోహన్ రూ.15,116లకు, మొదటి కొబ్బరికాయ రాచకొండ రామ్మోహన్‌రావు రూ.8,516లకు, హుండి పులిజాల వెంకటరమణరావు రూ.21,000లకు దక్కించుకున్నారు. ఆయా మంటపాల నిర్వాహకులు పూలమాలలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై వినాయకుని ఏర్పాటు చేసి కోలాట ప్రదర్శనతో, డప్పుచప్పుళ్లతో, బాణసంచాతో, నృత్యాలు చేస్తూ జై గణేష, జై జై గణేషా నినాదాలతో వీధి వీధినా ఊరేగింపు చేసి అనంతరం సాగర్ కాల్వలో నిమజ్జనం చేశారు. కోదండ రామాలయంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ రామ్మోహన్‌రావు, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, పులిజాల వెంకటరమణరావు, యడవెల్లి వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, నాగండ్ల శ్రీధర్, నిమ్మగడ్డ సుబ్బారావు, మురారిశెట్టి రమేష్, పాల్వాయి రమేష్, చిత్తనూరు సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, తాటికొండ వెంకటరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కుంకు చిన్నయ్య, జగన్ మోహన్‌రావు, నీల శ్రీనివాస్, యర్సింగ్ నారాయణ, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పాండునాయక్, తాటికొండ సత్యనారాయణరెడ్డి, ముర్రు శ్రీనివాస్, చింతకుంట్ల శ్రీనివాస్, సైదాచారి, గుమ్మడవెల్లి వెంకన్న, తాళ్లూరి సాయి, జెట్టి వెంకన్న, వినాయకరావు, కొణతం కృష్ణారెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, కిషోర్, గజ్జల లక్ష్మణ్, ఎకె.సుమంత్,. కందిబండ శ్రీనివాసరావు, వెంపటి వెంకన్న, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, పారాయణములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీగణపతి స్వామివారి ఊరేగింపు, నిమజ్జనం ఉత్సవం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా మేళతాళాలతో, భజన కోలాటములతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పుర వీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు, కృష్ణానదిలో నిమజ్జన ముగింపు ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీవాసవి భవన్ లడ్డు పాటలో గజవెల్లి రమేష్ ప్రసన్న దంపతులు రూ.40,116లకు పవిత్రమైన స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో, వాడ వాడనా జరిగిన గణపతి ఉత్సవాలలో లడ్డు పాటలు ఉత్సాహభరితంగా సాగాయి. అన్ని గ్రామాల నుంచి ఊరేగింపులతో కృష్ణానదిలో వేలాది మంది భక్తుల సమక్షాన నిమజ్జన కార్యక్రమాలు శాస్రోక్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, జ్యోషుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో రాజాపేట వినాయకుని నిమజ్జనం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువుదీరిన నవరాత్రి ఉత్సవాల గణనాధుడు సోమవారం బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో సాంప్రదాయంగా నిమజ్జనం చేశారు. ప్రత్యేక వాహనంలో తరలివెళ్లి కృష్ణానది ఒడ్డున ఆంజనేయ స్వామివారి ఆలయ సమీపంలో నిమజ్జనానికి ముందు ప్రత్యేక భజనలు చేశారు. అనంతరం నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, మాశెట్టి శ్రీనివాసులు, గంగిశెట్టి శివశంకర్, పెద్ది సంతోష్, పుల్లూరు శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్, చిరంజీవులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డు ప్రసాదం దక్కించుకున్న నంగునూరు కుటుంబం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువుదీరిన నవరాత్రి ఉత్సవాల వినాయకుని చేతిలోని అతి పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని నంగునూరు సత్యనారాయణ జగదాంబ కుటుంబ సభ్యులు వేలంపాటలు దక్కించుకున్నారు. సేపు ఫలం ప్రసాదం ఇమ్మడి శ్రీనివాస్ రమాదేవి దంపతులు దక్కించుకోగా, షల్లా వస్త్రం గంగిశెట్టి శివశంకర్ అండ్ బ్రదర్స్, షెల్ల పుల్లూరు వెంకటేశం కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వారికి అందజేసి ఆశీర్వచనం చేశారు. మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు రాజు, సోమయ్య, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, మాశెట్టి శ్రీనివాసులు, గంగిశెట్టి శివశంకర్, బుడమ సత్యనారాయణ, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అర్చక స్వామికి ఘన సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మను ఆలయ నిరా వ్యాహకులు ఘనంగా . వినాయక నవం్రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి విశేష పూజలు చేసిన ఆయనకు చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఆశీర్వాదం పొందారు. చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వారికి అందజేసి ఆశీర్వచనం చేశారు. మార్గ జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు రాజు, సోమయ్య, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, మాశెట్టి శ్రీనివాసులు, గంగిశెట్టి శివశంకర్, బుడమ సత్యనారాయణ, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో లక్ష ఉండ్రాళ్లు, లక్ష పుష్పాల నిమజ్జనం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని నవరాత్రుల ఉత్సవాల వినాయకుడికి విశేష పూజ అర్చనలు చేసిన లక్ష పుష్పాలు, లక్ష బొట్ల జంధ్యం, లక్ష ఉండ్రాళ్లు, గరిక మాలలు సోమవారం కృష్ణ నదిలో నిమజ్జనం చేశారు. మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసుల, ఇమ్మడి నర్సింలు, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్, చిరంజీవులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పన్నపేట కళాబృందానికి అరుదైన అవకాశం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ డప్పు కళాబృందానికి అరుదైన గౌరవం దక్కింది. గత కొన్ని సంవత్సరాలుగా డప్పు కళాకారులను తీర్చిదిద్దుతున్న అమరవరపు సతీష్ కళాబృందానికి తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొనే అవకాశం కలిగింది. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. ఇప్పటికే ఈ కళాబృందం రాజధానికి చేరుకుని రెండురోజులుగా సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో వీరు ప్రదర్శన ఇవ్వనున్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహించే కార్యక్రమానికి ఎంపిక కావటం పట్ల కళాబృందం నిర్వాహకులు అమరవరపు సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 75మంది కళాకారులతో సాధన చేస్తున్నామని, వీరంతా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో డప్పు ప్రదర్శన ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్ర హోం శాఖా మాత్యులు అమిత్‌షా, బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు పాల్గొంటున్నారని ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అమరవరపు సతీష్ తెలిపారు.

## గణేష్ నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**నాగారం 16 ప్రభాతవార్త**

గణేష్ విగ్రహ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేష్ నిమజ్జనంసమయంలోతగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ఐ కోక నాగరాజు అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలను కలిసి నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు విగ్రహాల దగ్గర లేకుండా చూసుకోవాలని అన్నారు. నిమజ్జనం ముందు తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని అన్నారు. ఊరేగింపు సమయాల్లో విద్యుత్ తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.






## ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయండి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేసి సైలు జీవితాలు అనుభవించిన వారిని గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు దామ రోజు వీరాచారి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రభాతవర్తాతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ కోసం గుర్తింపు పొందిన కేసీఆర్ ఏ కాకుండా అనేకమంది మీ ఉద్యమాల పాల్గొని ఆర్థికంగా, మానసికంగా ఎంతగానో నష్టపోయి ఆశగా ప్రభుత్వం ఇచ్చిన మాటకు ఎదురు చూస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సరియైన న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు. రాస్తారోకాలు ధర్నాలు అనేక ఉద్యమాలు చేసి ఆస్తులు పోగొట్టుకోని 374 ఐపీసీసీ 471 ఐపీసీసీ లాంటి కేసు నమోదు చేసి కేసులపాలై ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్న నా లాంటి ఉద్యమకారులు ఎంతోమంది ఉన్నారని, వారిని గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు. యాదాద్రి జిల్లా మోత్కూర్ మండలానికి చెందిన తన ఎన్నో అక్రమ కేసులు ఉన్నాయని, ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న నాలాంటి వ్యక్తిని గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు ఘన నివాళి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వెల్లిన వారోత్సవాలను జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ముషిపట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి అనెపు వెంకట్, వారి కుటుంబ సభ్యులు నేర్ల కంటి సత్తయ్య, నేర్లకంటి మచ్చగిరి, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుష్పాక నరసింహ, పులకరం మల్లేశ్, మేరుగు యాదగిరి, తాడూరు లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుఎస్ మండల అధ్యక్షుడిగా కాసం చక్రధర్

**నాగారం 16 ప్రభాతవార్త**

నాగారం మండల పిఆర్‌టియుఎస్ మండల అధ్యక్షులుగా కాసం చక్రధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతారెడ్డి రామలింగరెడ్డి, పత్రిక సంపాదకుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ, అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా బానోతు బాలాజీ నాయక్, కార్యదర్శి కంచనపల్లి శ్రీనివాస్‌చారి, మహిళ ఉపాధ్యక్షులు పోరెడ్డి హైమావతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి నరేష్, దండగుల ఎల్లయ్య, గుండేటి లక్ష్మణరావు, కొనతం మల్లయ్య, అశోక్‌రెడ్డి, దొంగరిచ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మతం కన్నా మానవత్వం ముఖ్యం

**-గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి**

**-మతసామరస్యానికి ప్రతీకగా నల్లగొండ జిల్లా**

**-రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

*నల్లగొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మతం కన్నా మానవత్వం ముఖ్యమని ఆయన అన్నారు. నల్లగొండ జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, గడిచిన 30 సంవత్సరాలలో జిల్లాలో ఎలాంటి చిన్న సంఘటనలు సైతం చోటు చేసుకోలేదని తెలిపారు. గతంలో లాగే ఈ సంవత్సరం సైతం వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన గణేష్ ఉత్సవ కమిటీలకు, యువతకు పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన నల్లగొండ జిలాల్ల కేంద్రంలోని హనుమాన్ నగర్ 1వ వినాయకవిగ్రహా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గణేష్ శోభయాత్రను జిల్లా అంతటా సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి విఘ్నాలకు తావు లేకుండా నిమజ్జనం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు మతం కన్నా మానవత్వంతో పనిచేయాలని పేదలను అదుకోవడమే మన ఆశయం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో బాగంగా ఇదివరకే ఈద్గాను అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేస్తామని, అలాగే ఆంజనేయస్వామి దేవాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నామని, ముఖ్యంగా 2000కోట్ల రూపాయలతో హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి గడ్కరితో శంకుస్థాపన చేయించున్నామని, 450కోట్ల రూపాయలతో నల్లగొండ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ వంటి పనులు జరుగుతున్నాయని, పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10తాగునీటి ట్యాంకులు, 15లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని, త్వరలోనే పనులు పూర్తి అవుతాయని చెప్పారు. 2 సంవత్సరాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు, సీసీ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు గాను హౌసింగ్ బోర్డుకి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, మరో 25ఎకరాల్లో 80కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటేడ్ హాస్టల్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాటాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అందరిని కలుపుకుని నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలన్నారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన ఉత్సవ కమిటీలకు అలాగే అధికారులు, యువతకు సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల అలాగే గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగేచోట ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని అక్కడ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు 600మంది పోలీసులు, అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, సీసీ కెమరాలతో పాటు డ్రోన్ కెమెరాలను సైతం వినియోగిస్తున్నామని,యువత ఎక్కడ రెచ్చగొటేట చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు. మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయ్‌కుమార్, వక్త అప్పల ప్రసాద్, చింత సాంబమూర్తి, శాంతికమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీమ్, గోలి మధుసూదన్ రెడ్డి, సంపత్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడారు. జిల్లాలో ప్రత్యేకించి నల్లగొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, పోలీస్ అధికారులు, ఆర్డీవో ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులను మంత్రి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ ఆహ్మద్, తహసీల్దార్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి





## నేటి నుంచి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ప్రారంభం

*జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



జనగామ మున్సిపాలిటీలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలో చేపట్టే కార్యక్రమాలపై మున్సిపల్ కార్యాయలంలో సోమ వారం సంబంధిత సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతాహీ సేవా-2024లో చేపట్టబోయే కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్వచ్ఛత ప్లెడ్జ్, డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం, ప్రతీ వార్డులో సభ ఏర్పాటు, మానవహారం, సెల్ఫీ పాయింట్, విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై పోటీలు నిర్వహించడం, స్వచ్ఛతా రన్ కార్యక్రమంతోపాటు శుభ్రం చేయాల్సినటువంటి చెత్తవేసే ప్రదేశాలను గుర్తించడం లాంటి కార్యక్రమాలను సిబ్బందికి వివరించారు. అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, మేనేజర్ జి.రాములు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయం పనులు త్వరగా పూర్తిచేయాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులను 15రోజుల్లో పూర్తిచేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఆదినారాయణ, చక్రాల రఘు, జలగం కుమార్, భాస్కర్, రమేష్, యాకయ్య, సలీం, కృష్ణమూర్తి, వెంకన్న, ఎల్లయ్య, వహీద్, సలాం, హరిలాల్‌నాయక్ పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్

*పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో గణపతి నిమజ్జనోత్సవాల సందర్భంగా కొనమ్మ కుంటవద్ద అధికారులతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, ఏఈ రణధీర్, ఆర్ఐ రాకేష్, కార్యదర్శి వెంకటేశ్వరచారి, డాక్టర్ స్ఫూర్తిస్పందన, లిల్లీ, ఇందిరాణి, సల్మాన్, ఆశా స్రవంతి, సరిత, కృష్ణ, ఫైర్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడి నిమజ్జనం

*తరిగొప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలలోని వీధులలో ఏర్పాటు చేసిన గణనాథుడికి అశేష పూజలు నిర్వహించి సోమవారం గంగమ్మ ఒడికి చేర్చారు. ఈసందర్భంగా నిర్వహించిన భోభాయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలల ఏర్పాటు చేసిన వినాయకమండపాలలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజనలు, డీజేలు, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల కేరింతలు, కోలాటాలు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించారు. గణనాథ నిమజ్జన స్థలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, గ్రామపంచాయతీ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు.

## పార్వతీ తనయుడికి ప్రత్యేకపూజలు

*రఘునాథపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



పార్వతి తనయుడు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదిరోజులు అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఎక్కడ చూసినా పండుగ వాతవరణం నెలకొంది. సోమవారం మండలకేంద్రంలోని వివిధ మండపాల వద్ద గణనాథుడికి ప్రత్యేకపూజలు నిర్వహించి మహా అన్నప్రసాద వితరణకార్యక్రమం ఏర్పాటుచేశారు. విజన్ యూత్ గుండ్లగడ్డ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయగా మాజీ ఎంపీపీ కుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు కుంకుమ పూజ, అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా మండపాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, యువకులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ఘనంగా విడ్కోలు

## -నల్లగొండలో అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు
## -కన్నుల పండువగా శోభాయాత్ర
## -అడుగడుగునా భక్తుల నీరాజనం
## -దారి పొడవునా నృత్యాల హోరు

*ప్రభాతవార్త - నల్లగొండ:*

తొమ్మిది రోజలు ఘనమైన పూజలందుకున్న గణపయ్యకు సోమవారం భక్తులు ఘనంగా విడ్కోలు పలికారు. రంగురంగుల కాగితాల పూలు, విద్యుద్ధీపాలతో అలకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవున భజనలు, బ్యాండు చప్పుళ్లు, నృత్యాల హోరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి.. జైజై గణపతి..గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డు కాలియా అంటూ భక్తులు, యువతీ యువకులు నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు, ప్రత్యేక డోలు, బ్యాండ్, డప్పుల చప్పుళ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశ్వరుడిని వాగులు, చెరువులు, బావుల్లో నిమజ్జనం చేసి పోయిరా గణపయ్యా పోయిరా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. నల్లగొండ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సోమవారం నిర్వహించారు. ఉదయం నల్లగొండలోని హనుమాన్ నగర్ 1వ నెంబర్ విగ్రహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రను ప్రారంభించారు. సాముహిక వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం సోమవారం తెల్లవారు జామువరకు కొనసాగింది. పట్టణంలోని కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక శోభయాత్ర ఊరేగింపును వినాయక మండపాల నిర్వాహకులు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్త జనమండలి సభ్యులతో భజనలు, బోనాలు, యువకుల కేరింతల మధ్య వినాయక నిమజ్జనం శోభయామానంగా కొనసాగింది. సామూహిక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాని ్ద తలికించేందుకు పట్టణంలోని ఒకటో నెంబర్ హనుమాన్ నగర్ నుండి ప్రారంభమైన నిమజ్జన శోభయాత్ర గంజి కూడలి, చౌరస్తా, భాస్కర్ టాకీస్, ప్రకాశం బజార్, పెద్ద గడియారం సెంటర్, రామగిరి, సావర్కర్ నగర్, పానగల్ మీదుగా వల్లభరావు చెరువు వద్దకు చేరుకున్నాయి. గడియారం ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నుంచి పూలు, రంగులు చల్లుతూ వినాయకులకు ఘనస్వాగతం పలుకుతూ విడ్కోలు చెప్పారు. నిమజ్జన మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుల నిమజ్జనం జరిగేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, డీఎస్పీ కె.శివరాంరెడ్డి ఆధ్వర్యంలో 600మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మునిసిపల్, రెవిన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు.

**విఘ్నేశ్వరుని లడ్డు రూ.13.50లక్షలు...**

నల్లగొండ జిల్లా కేంద్రం పాతబస్తీ హనుమాన్ నగర్ ఒకటో నెంబర్ వినాయక లడ్డు రూ.13.50లక్షల వేలం పలికింది. బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి వినాయక లడ్డూను కైవసం చేసుకున్నారు. కాగా గతేడాది పాతబస్తీ ఒకటో నెంబర్ వినాయక లడ్డు వేలం రూ.36లక్షలు పలికింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని ఊహించిన ఉత్సవ కమిటీ ఊహించిన రీతిలో లడ్డు వేలం పాట రూ.22.50లక్షలకు తగ్గడంతో భక్తులు ఒకేసారి అవ్వాకయ్యారు.





# సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

*కట్టంగూర్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త*

భూమి,భుక్తి,విముక్తి నినాదంతో ఆరంభమైన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చెర్వు అన్నారంలో సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా పసునూరి వెంకట్‌రెడ్డి,ముస్కు వెంకట్ రెడ్డి స్థూపాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయసాధన, అక్షరాస్యత,అందరికీ అభివృద్ధి, సమసమాజ స్థాపన అనేదిశగా సాగిందన్నారు. తొలుత ఆంధ్ర మహాసభ అండతో సాంస్కృతిక సమరంగా మొదలై 1946 జూలై 4న కడివెండిలో దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాయుధ పోరాట ఫిరంగులై పేలిందన్నారు. నిజాం రజాకార్లను నెహ్రూ సైన్యాలను మట్టికరిపించి ఈ నేలను వీర భూమిగా రూపుదిద్దిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని తీసుకొని. నేటి యువత ప్రజా సమస్యలపై కొట్లాడాలన్ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి,కక్కిరేణి రామస్వామి గడగోజు రవీంద్రచారి ,మాజీ జెడ్పిటిసి చిలుముల హేమంతయ్య శాఖ కార్యదర్శి చిలుముల కృష్ణయ్య,గంట వెంకన్న .నంద్యాల రాంరెడ్డి,మాజీ సర్పంచ్ రెడ్డి మల్ల బిక్షం,దశరథ,సుధాకర్, గద్దపాటి రామస్వామి, నరేష్, అశోక్ ,మధు,రాములు, బిక్షం,నరసింహ శ్రీను,మల్లయ్య మైసయ్య, స్టాలిన్. చిత్త లూరి నాగరాజు సురేష్ ,మల్లయ్య, అశోక్,వెంకులు. జనార్ధన్,దివ్య.బిరప్పతదితరులు పాల్గొన్నారు.



# దైవభక్తిని కలిగివుండాలి : ఎమ్మెల్యే

*డిండి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని ఖానాపూర్‌లో జరిగిన పెద్దమ్మ పండుగకు ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈసందర భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి విజయేందర్‌రెడ్డి, గడ్డమీది సాయి, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదను పెంచాలి

## - చెరువు సొసైటి తీర్మానం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

మత్స్య సంపదను పెంచాలని పెంచికల్‌దిన్న చెరువు సొసైటి సమావేశం తీర్మానించింది. సోమవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న చెరువు సొసైటి సమావే శాన్ని ఇంజమూరి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. చెరువులో చేప పిల్లలను సంఘం తరుపున పోసి పెంచాలని సభ్యుల అభిప్రాయం తెలిపారు. గత కొన్నిసంవత్సరాలుగా చెరువును కాంట్రాక్టర్లకు ఇవ వ్వడం వలన చేపలు పట్టుకోవడమే గానీ, మత్స్యశాఖకు చెల్లించాల్సిన లీజు చెల్లించకపోవడం , పలువురు కాం ట్రాక్టర్ల మధ్య వివాదాలు



రావడంతో సొసైటి ఐక్యతను విచిన్నం చేయడం వల్ల పలు రకాలుగా సంఘ సభ్యులు నష్టాలకు గురయ్యారని పేద మత్స్యకారులమైన మనమే చేపసంపదను పెంచుకోవాలని సభ్యులంతా ఏకాభిప్రాయాన్ని తెలిపారు. ఈనెల 18న బుధవారం పెంచికల్‌దిన్న ఊర చెరువు సభ్యులంతా హాజరై నేడు తెలిపిన అభిప్రాయాలను ఆమోదించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిరికొండ నాగయ్య, యడవెల్లి కొట్టు రాములు, వగ్గు దేవయ్య, పగిడి వీరయ్య, సిరికొండ మట్టయ్య, సిద్దపంగ సోమయ య్య, యడవెల్లి చంద్రయ్య, వలదాసు బాబు, బుర్రి సైదులు, గుండు సత్యం, ఆవుల భిక్షం, షేక్ సైదా, కొత్తపల్లి రాములు, రాచూరి సురేష్, కుక్కడపు రామారావు, యామ గాని వెంకటరమణ, నాగయ్య, నరేష్, సతీష్, రాము, పెద రాములు, శ్రీను, బాలకృష్ణ, బాలరాజు, శ్రీరాములు, సునీల్, అరుణ్, హరీష్, పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డని కలిసిన లెప్రసీ కాలనీ వాసులు

*బీబీనగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యం లెప్రసీ కాలనీ అధ్యక్షులు ఎల్లమ మ్మ, లెప్రసీ స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్‌లు సోమవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి లెప్రసీ కాలనీ సమస్యలు, అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో చేడపతామని హామీ ఇచ్చినట్ల వారు తెలిపారు. వారితో పాటు కాలనీ కార్యదర్శి ఆంజనేయులు, మేరీ మంగమ్మ, కిమిషన్

